నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 9 మే 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల





# తెదేపాతోనే ఆధునిక పర్చూరు

## మన బతుకులు మార్చేది ఓటు మాత్రమే
## అమరావతిలో ఇళ్లన్నాడు.. మెగా డీఎస్సీ ఇస్తానన్నాడు
## జగన్‌రెడ్డి మాయమాటలు నమ్మొద్దు
## కూటమి ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన
## ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రజా కూటమి శాసనసభ అభ్యర్థి ఏలూరి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామస్తులు మంగళ హారతులతో పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ బతుకులు బాగు చేస్తానాకు ఒక్క అవకాశం ఇవ్వండి అనే వైసిపి మాయమాటలు నమ్మి ఎన్నో ఆశలతో 151 స్థానాల్లో గెలిపించిన ప్రజానీకం నేడు గొల్లుమంటుందన్నారు. నాడు అమరావతి రాజధానినా ఇల్లు కూడా ఇక్కడనే నిర్మించుకుంటున్నా అన్నమాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. తీరా అధికారంలోకి వచ్చాక అమరావతిని ఎలా నాశనం చేశాడో మీకు తెలిసిన విషయమే అన్నారు. పోలవరం పూర్తి చేస్తా.. మెగా డీఎస్సీ ఇస్తా.. కొత్త పరిశ్రమలు తీసుకొస్తా.. అది ఏమైనా జరిగాయా అని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రైతాంగానికి తీరని నష్టం చేసిందన్నారు. సబ్సిడీ ఎరువులు లేవు ట్రాక్టర్లు లేవు ఇవేమీ ఇవ్వకుండా రైతుని దగా చేశారన్నారు. దళిత సోదరులకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 రకాల పథకాలన్ని రద్దుచేసి వారి సంక్షేమాన్ని కాల రాశాడని అన్నారు. మైనారిటీ వర్గానికి గత ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా లోన్లు దులహన్ పథకం ఇచ్చి వారిని ఆదుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం వారికి ఈ పథకాలన్నీ రద్దు చేశారు. ఎన్నికల నేపథ్యంలో అరకొర ఈ పథకాలను ఇచ్చారు. అలాగే ఈ ప్రభుత్వం రేషన్ మాఫియా ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియాతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడారన్నారు.

పర్చూరు ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం వ్యవసాయమే బతుకుతెరువుగా ఉండే ఈ ప్రాంతానికి గత ప్రభుత్వ సకాలంలో నీరు అందించి సబ్సిడీ లోన్ యంత్ర పరికరాలు ట్రాక్టర్లు ఇచ్చి వారికి ఆర్థికంగా భరోసా కల్పించారన్నారు. కానీ ఈ వైసిపి ప్రభుత్వం వాటర్ మేనేజ్మెంట్ షెడ్యూల్ ఇవ్వక సకాలంలో పంటలకు మీరు ఇవ్వలేక రైతాంగాన్ని వ్యవసాయాన్ని దెబ్బతీసిందన్నారు. రైతులకి గిట్టుబాటు ధర కల్పించలేక చేతులెత్తేసిందని, కమిషన్లకు

మిగతా 3లో

# తెలుగుదేశాన్ని ఆదరించండి

## అభివృద్ధిలో ఒంగోలు నియోజకవర్గాన్ని నంబర్ వన్‌గా నిలుపుతా
## కూటమి గెలుపుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
## మండలంలో దామచర్ల, మాగుంట రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం
## అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన మాగుంట





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సూచించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి మండలంలో రోడ్‌షోను నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మడనూరు, ఈతముక్కల, రాజుపాలెం, గమల్లపాలెం, పల్లెపాలెం గ్రామాల నందు రోడ్డు షోను చేపట్టారు. కొత్తపట్నం పల్లెపాలెం నుండి బైక్ ర్యాలీతో గమల్లపాలెం వరకు వెళ్లి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తామని అన్నారు.



చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందనేది అక్షరాల నిజమన్నారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. మడనూరు ఈతముక్కల రాజుపాలెం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పురవీధులలో రోడ్ షో నిర్వహించడం జరిగింది. కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో గజమాలతో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట, జనార్దన్‌లను సత్కరించారు. దామచర్ల, మాగుంట

మిగతా 3లో

# జిల్లాకు ఎనిమిది మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు

## ఎన్నికలు సజావుగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలి - ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై జిల్లా పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ దిశా నిర్దేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు తీసుకోవలసిన చర్యలను గురించి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాకు వచ్చిన 8 మంది ట్రైనీ ఐపీఎస్ అధికారులకు జిల్లా పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ వివరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలు ప్రశాంతంగా, సాఫీగా సాగేలా అనుసరించాల్సిన భద్రతా బందోబస్త్ విధానాలు గురించి, కేంద్ర సాయుధ పోలీసు బలగాల అవసరం, మోహరింపు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, డబ్బులు, ఇతర వస్తువులు కట్టడి, వాహనాల తనిఖీ, సెర్చ్, సీజర్‌లు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాల గురించి పోలీస్ అబ్జర్వర్ ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారులు అనన్య అవస్థి, మీరా పిఆర్, ఎస్. అరుణ్‌కుమార్, నిఖిల్ బసవరాజ్ పాటిల్, నిర్వాన్న హన్స్, కునాల్ జైన్, కునాల్ ఉత్తమ్ శ్రోతే, లెఫ్టినెంట్ యోంటెన్ ఫంట్సో (ఆర్‌బిపి) పాల్గొన్నారు.



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోనికి తీసుకునివచ్చిన భూయాజమాన్య హక్కు చట్టం-2022ను రద్దు చేయాలని భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ భూ యాజ మాన్య హక్కు చట్టంలోని పలు ప్రతిపాదనలు దుష్పరి ణామాలతో రాష్ట్ర రైతాంగం మొత్తం తీవ్రభయాం దోళనకు లోనైందన్నారు.వీటికి సంబంధించి రోజురోజుకు వెలుగులోనికి వస్తున్న సమాచారంతో తాత ముత్తాతలు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన, స్వాధ్యతమైన భూములు భవనాలు ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతి సులువుగా అన్యాక్రాంతం కానున్నాయన్న సమాచారం అన్ని వర్గాల రైతులను తీవ్ర కలవడానికి అశాంతికి గురిచేస్తున్నాయన్నారు.ముఖ్యంగా టైటిల్ రిజిస్ట్రేషన్,ల్యాండ్ అఫిలేట్ అథారిటీల నియామక సూత్రాలు, వివాదాల రిజిస్టర్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్రను పూర్తిగా తొలగించడం, రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను యజమానులకు అందించకపోవడం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారా నికి చూపిన మార్గంలో సగటు రైతుకి దూరం కానున్న న్యాయమని సాయి



బాబా తెలిపారు.కోర్టుకు వెళ్లాలన్నా సంబంధిత అధికారులు అనుమతికి తీసుకోవాలన్న నియమం వంటి ప్రధానాంశాలకు సంబంధించి ఈ చట్టంలోని ప్రతిపాదనలు తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న యజమానుల ప్రయోజనాలకు పూర్తిగా నష్టం కలిగించేలా ఉన్నాయన్నారు.ఈ చట్టంలో ప్రతిపాదించి న వ్యవస్థాగత ఏర్పాటుకు సంబంధించిన నియమాలు, అధికార పార్టీ కనుసన్నలలో నడుచుకునే అధికారు లకు పూర్తి అధికారాలు సంక్రమింపజేసి,తద్వారా యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాతం చేసే విధంగా ఉన్నాయని సాయిబాబా తెలిపా రు.ఈ చ ని ప్రతిపాదన నిశితంగా పరిశీలిస్తే..భూములు భవనాలు ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లుగా కనిపిస్తోందన్నారు.కేంద్ర నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడానికి పూనుకోవటం ఈచట్టాన్ని రూపొందించడంలోని దురుద్దేశాన్ని ఎత్తిచూపుతోందన్నారు.ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టమని సాయిబాబా పేర్కొన్నారు.తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులు,రైతులు కోరారు.తొలుత కార్యాలయంలో తహసిల్దారు అందుబాటులో లేకపోవడంతో ఆర్ ఐ శివరామ కృష్ణ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావులు,ఆదిన బసవపున్నయ్య,హసన్ బేగ్, మహమ్మద్ యూసుఫ్,మద్దుల గోవిందరాజులు,ఇబ్రహీం బేగ్,బడుగు సాంబశివుడు, కొలుసు శ్రీమన్నారాయణ,కే వెంకటేశ్వరరావు,ఈడే శ్రీనివాసరావు,కొలుసు పోతురాజు,జంగం శ్యాంసన్, బలిజేపల్లి అర్జున్ రావు,కంభం సుధీర్,కనపర్తి రమేష్, శంషుద్దీన్,సిహెచ్ ప్రతాప్,పి రాజు, ఇంతియాజ్ తదితర రైతులు పాల్గొన్నారు.

## వైసీపీనాయకులు టీడీపీలోకి



బాపట్ల, మేజర్‌న్యూస్ : సర్పంచుల సంఘం అధ్యక్షులు, యాజిలి మాజీ సర్పంచ్ గుండ్రెడ్డి శివ వైసీపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు, చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, వేగేశన నరేంద్ర వర్మ రాజు లాంటి వ్యక్తి నాయకత్వంలో బాపట్ల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఆయన తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. బాపట్ల తెలుగు దేశం పార్టీ జన సేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆయనకు పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగు దేశంపార్టీ కోసం పనిచేసిన ఏ ఒ క్కరి నమ్మకాన్ని వమ్ము చేయనని అందరి సహకారంతో, కార్యకర్తల అండదండలతో పార్టీ అధినాయకులైన చం ద్రబాబు నాయుడు ఆశీస్సులతో, జనసేన, బీజేపీ పార్టీల సహకారంతో బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో బుధవారం 218 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ గొట్టుముక్కల లెనిన్ వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం నమూనా,ఎంపీ అభ్యర్థి ఈవీఎం నమూ నాలను ప్రతి ఇంటికి వద్దా వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో కుంచే శంకర్రావు, కూరేటి శ్రీనివాసరావు, పోలన వెంకటరమణ, నాగిశెట్టి సుబ్బారావు,బట్టు యుగంధర్,బట్టు సుబ్బయ్య, పోతన శివ నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో స్వర్ణయుగపాలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం సైకిల్ గుర్తుమీద ఓటువేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో స్వర్ణయుగపాలన అందిస్తున్నట్లు ఉమ్మడి కూటమి నాయకులు అన్నారు. ప్రజాసంక్షేమానికి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా ఉమ్మడి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ మండల టీడీపీ నాయకులు మన్నేపల్లి సురేష్ అధ్వర్యంలో మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోతో పేదప్రజలు ఆర్థిక సంక్షేమం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అంతేకాకుండా రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయ కత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యం పీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిలుగువారిపాలెం లో ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రచారం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని పెదపులివర్రు గ్రామపంచాయతీ శివారు సచివాలయ పరిధిలోని జిలుగువారిపాలెం గ్రామంలో బుధవారం ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గడపగడపకు వైఎస్ఆర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదవర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు,బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. జగన్మోహన్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు పెద్దపీట వేశారని నవరత్నాల పేరుతో అనేక పథకాలను ప్రకటించి అవి అమలుపరిచిన సీఎం ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ లందరూ జగనన్న వెంటే ఉన్నారని మరల ఆంధ్ర ప్రదేశ్ కు సీఎం జగన్మోహన్



రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు.అలాగే వరికూటి అశోక్ బాబు అత్యధిక మెజారిటీతో గెలిచి ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 190 పోలింగ్ బూత్ కన్వీనర్ దావూరి నాగమల్లేశ్వరరావు మాజీ వాలంటీర్లు టీ రత్న,పీ నీలిమ,పి అశోక్,నాయకులు వరప్రసాద్, కిషోర్,శ్రీను పెద్దోడు,చిట్టిబాబు, ప్రకాష్ రావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో తెదేపా జెండా రెపరెపలాడాలి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామ నాయకులతో సమావేశమై అందరూ సమిష్టిగా కలసి పనిచేసి బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ బలపరిచిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మరాజు, పార్లమెంట్ అభ్యర్థి తేనీటి కృష్ణ ప్రసాద్ అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరిన అద్దంకి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ డా.బాచిన చెంచు గరటయ్య, బాపట్ల మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లం గోపికృష్ణ, బాప ట్ల మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ నాయకురాలు మానం విజేత, కళ్ళం హరినాథ్ రెడ్డి, రావిపూడి నాగ మల్లేశ్వ రరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పసుమర్తి యోనా నరేంద్ర వర్మ గెలుపు కై ప్రచారం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 12వ వార్డు వెంగళ విహార్ 92 బూత్ పరిధి లో ఉన్న ఓటర్లను ఏవీఎంపై అవగాహన కల్పిస్తూ అసెంబ్లీకి కేటాయించిన ఈవీఎం బాక్స్ లో నాలుగో నెంబర్ బటన్ నొక్కి పార్లమెంట్ కు కేటాయించిన ఈవీఎం బాక్స్ లో ఒకటో నెంబర్ బటన్ నొక్కి, ఎమ్మెల్యేగా నరేంద్ర వర్మ కు, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్ కు ఓటు వేసి జనసేన, తెదేపా, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజలను కోరారు. 90వ బూత్ నుండి దమ్మాలపాటి విజయ, రాఘవేంద్ర, శేఖర్, నాగరాజు,చార్లెస్ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



# అన్నం సామ్రాజ్యంలో అడుగడుగునా వర్మకు నీరాజనాలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం క్రూపా నగర్ లోని యానాది కాలనీ, మహాత్మాజీ పురం కాలనీలను సందర్శించి యానాది కుటుంబాల సమస్యలు తెలుసుకున్న బాపట్ల టిడిపి పార్టీ ఎంపి అభ్యర్థి తేనేటి వెంకట కృష్ణ ప్రసాద్ కుమార్తె పి రెష్మి. యానాది మహిళలకు, చేతి వృత్తులలో ట్రెయినింగ్ ఇప్పించి, గవర్నమెంట్ ద్వారా లోన్స్ ఇప్పించి, వారు తయారుచేసిన వస్తువులను వేరే కంపెనీలు కొనుక్కొనే విధముగా, చదువులు మధ్యలో ఆపేసిన వారు, జాబ్ రాకుండా ఖాళీగా ఉన్న వారికి ట్రెయినింగ్ ఇప్పించి, వారికి జాబ్స్, లోన్స్ ఇప్పించి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధముగా, యానాది కార్పొరేషన్, మత్స్య శాఖ ద్వారా అర్హులైన వారికి రిక్షా బండ్లు, సైకిల్ తోపాటు వల, టివిఎస్ ఎక్స్ ఎల్ తో ఐస్ బాక్స్ లు, ఇతర వ్యాపారాలు చేసే వారికి లోన్స్ ఇస్తామని అమె హామీ ఇచ్చారు. అందు కని, యానాది ప్రజలందరూ టిడిపి, జనసేన, బిజెపి ఎన్ డి ఏ కూటమి మద్దతు తెలిపి





బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేనేటి వెంకట కృష్ణ ప్రసాద్ కి, అదే విధంగా ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ కి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడు ను సిఎం గా చేసుకుందామని బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ కుమార్తె పి రెష్మి కోరారు.ఈ సందర్భంగా యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడు తూ.... గత 5 సంవత్సరాలుగా యానాదులకు ఇచ్చిన హామీలు మరచి పోయి, ఏలాంటి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, లోన్స్ ఇవ్వకుండా కరోనా టైంలో పనులు లేక దుర్భర జీవితాన్ని అనుభవించారు. వారి ఆర్థిక స్థితి గతులు మెరుగు పడాలనా వారికి యానాది కార్పొరేషన్ ఏర్పాటు అవసరం. దీని ద్వారా యానాది ప్రజలకు 90% సబ్సిడీతో వారికి నచ్చిన వ్యాపారం చేసుకొనుటకు, లోను లు ఇప్పించ వచ్చును. కాబట్టి, యానాది ప్రజలు యానాది కార్పొరేషన్ ఏర్పాటుకు, యానాదుల అభివృద్ధికి మేము ఎన్ డి ఏ కూటమైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీ కూటమికి మద్దతు తెలుపుతున్నాం. కాబట్టి, మీరందరూ టిడిపి పార్టీకి మద్దతు తెలిపి వారికి ఓటు వేయాలని అయన కొరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అనంత మెహన్, చెవూరి శ్రీను, జంపని సాంబయ్య, నంబూ రు సాంబయ్య, గందళ్ళ పద్మ, తుపాకుల కోటేశ్వరరావు తదితర యానాది నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు ఎన్నికలలో కనిగిరి టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముగ్గు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీలోని పోతవరం గ్రామంలో టిడిపి నేతలు ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారపనేని కొండబాబు నేతృత్వంలో టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి దారపనేని కొండబాబు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అవసరం అన్నారు. జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు తిరువీధి చంద్రశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని మాధవరావు, దారపనేని గిరి,దారపనేని రాజేంద్ర ప్రసాద్, గడిపూటి తిరుపతయ్య, గడిపూటి అంకయ్య, ధనియాల సురేష్, దారనేని కేశవరావు (కర్నూలు), మక్కా నాగరాజు, అద్దంకి ఫణి కుమార్, చెనికెల ప్రభాకర్, తాళ్లూరి శ్యామ్,తాళ్ళూరి సురేష్, తాతపూడి జాను, దేవదానం, బండారు ప్రభుదాసు, కమ్మ మురళి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా నాన్నను గెలిపించండి : జయసింహారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాయం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం మన ఊరు-మన ఉగ్ర సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మా నాన్న గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి కనిగిరిని అన్ని విధాల అభివృద్ధి చేశారని మరోసారి అవకాశం ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కనిగిరి అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అధికారం రావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయలని అమరావతి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. హనుమంతునిపాడు సొంత మండలం నుంచి అత్యధిక మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నామని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేసి ఓటు వేయించి గెలిపించాలని ఇంటింట ప్రచారంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 87 శాతం ఓటు హక్కు వినియోగం

## కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొరుగు జిల్లాలలో ఓటు కలిగి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులలో 87 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఇలాంటి వారి కోసం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ నెల 6,7,8 తేదీలలో వారు ఇక్కడ ఓటు వేసేలా అధికారులు అవకాశం కల్పించారు. మొత్తం 2870 మందికి గాను ఈ మూడు రోజులలో 2497 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఈ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోలైన ఓట్లను గురువారం జిల్లాల వారీగా వేరుపరిచి ఈనెల పదో తేదీన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి తీసుకువెళ్లాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో అధికారులకు ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు ఏ.ఆర్.ఓ. ఝాన్సీ లక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు డి.క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ), రసూల్ (కాంగ్రెస్), తదితరులు ఉన్నారు.







# తెలుగుదేశాన్ని ఆదరించండి

**మొదటి పేజీ తరువాయి** నిర్వహించిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గేనం సుబ్బారావు, బలగాని వెంకటేశ్వర్లు, మేకల జకరయ్య నందకుమార్ రెడ్డి, ప్రభు ప్రకాష్, పిన్ని దేవప్రసాద్, ఎలీషా కొల్లూరు చంద్రబాబు, ఎద్దు శశికాంత్ భూషణ్, సూర్య ప్రకాష్ రెడ్డి, కోడూరు బ్రహ్మారెడ్డి, సింగిరి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణమూర్తి, నాంచార్లు, మహేష్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెదేపాతోనే ఆధునిక పర్చూరు

**మొదటి పేజీ తరువాయి** కక్కుర్తిపడి రైతులను దగా చేసిందన్నారు. ఈ ప్రాంత ప్రజలతో నాకు ప్రత్యేక అనుబంధం, సమస్యలపైగా అవగాహన ఉందన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని ఆకుపచ్చ పర్చూరుగా ఆధునిక పర్చూరుగా మారుస్తానంటూ హామీ ఇచ్చారు. మనకు తాత తండ్రులు ద్వారా సంక్రమించిన స్థిరాస్తి మనకు కాకుండా పోయే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను జగన్మోహన్‌రెడ్డి తీసుకు వచ్చాడన్నారు. యాక్ట్ వల్ల మన స్థిరాస్తులు మీద మనకు హక్కు లేకుండా పోతుందని, కాబట్టి యాక్ట్‌ను ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్నారు. వాలంటీర్లకు పదివేల రూపాయల జీతం ఇచ్చి వారిని ఆదుకుంటామన్నార. మన బతుకులు మార్చే శక్తి ఒక్క ఓటుకే ఉందన్నారు. ఆర్థిక భరోసాను అభివృద్ధిని కోరుకునే కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు డ్రైనేజీలు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇప్పిస్తామన్నారు. బీసీలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం కల్పించి వారిని ఆర్థికంగా భరోసా కల్పించేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామన్నారు. పోలవరం అమరావతి పునర్నిర్మాణం జరుపుతామన్నారు. ఎన్నికల ప్రచారానికి తెదేపా నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# వాసన్న గెలుపుకు దళితులు అండగా నిలవాలి : చప్పిడి వెంగళరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వాసన్న గెలుపుకు దళితులంతా అండగా నిలవాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. 13వ డివిజన్ పరిధిలోని ఉన్న ఐక్య వేదిక కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. జగనన్న నవరత్నాల పేరుతో అమ్మఒడి, తల్లి దీవెన, చేయూత, విదేశీ విద్యా విధానం, ఆరోగ్యశ్రీ ద్వారా పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపుతున్నారన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసి కూటమికి ఓటమి తప్పదని హెచ్చరించారు. బాలినేని శ్రీనివాసరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పత్రా బంగారం, అంబెద్కర్ సేవా సమితి కన్వీనర్ చవల సురేష్, మాల యువసేన జిల్లా అధ్యక్షులు మేడికొండ విద్యాసాగర్, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్కేపోగు వెంకటరావు, దళిత నాయకులు రవి, పాల్గొన్నారు.


**పోయినవి**

బాపట్ల కాపురస్తుడు వి.విశ్వనాథ్ S/o వీర బ్రహ్మాచారి పాలసీ నెంబర్ - 674486621 ఎల్ఐసి బాండ్ ది.01/05/24 బుధవారం ఇల్లు మారుతుండగా పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ వారికి గాని ఈ క్రింది నెంబర్‌కు గాని 9849427972 తెలియజేయగలరు.


# చంద్రబాబు ఆశయమే సంక్షేమం: గొట్టిపాటి లక్ష్మి

## వైకాపా ప్రభుత్వంలో మహిళలపై పెరిగిన దాడులు

దర్శి మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం అని దర్శి నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల లోని బసి రెడ్డి పల్లె, బండి వెలిగండ్ల, ఎర్ర ఓబన్న పల్లి, లంకోజనా పల్లి గ్రామ లలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఈనెల 13న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వై.కా.పా పార్టీ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరిగిందని. రాష్ట్రంలో అసాంఘిక శక్తులు వై.కా.పా మూకలు దళితులపై దాడులు చేస్తున్నా, ప్రభుత్వం చర్యలు తీసుకో లేదని ఐదేళ్లలో 6 వేలకు పైగా దాడులు, 158 మందిని హత్య చేశారని అన్నారు. 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించలేక పోయారని పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పాలనలో ఎస్సీల సంక్షేమం

అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్సీల పేద విద్యార్థులను విదేశాల్లో గొప్ప గొప్ప చదువులు చదివించిన ఘనత టిడిపి దేనని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఎస్సీలకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి సహాయం చేయడం జరిగిందని బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించారని ఎస్సీలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేయడమే కాకుండా ఎస్సీలకి భూమి కొనుగోలు పథకం ద్వారా 2386 ఎకరాలు ఇప్పించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయడానికి సత్వర న్యాయం చేయడానికి జిల్లాకొక మొబైల్ కోర్టు ఏర్పాటు,భారతదేశ చరిత్రలోనే మొదటిసారి ఎస్సీ రైతులకు 90% సబ్సిడీ పథకాలు ప్రవేశపెట్టింది టిడిపియేనన్నారు. ఎస్సీ పేద విద్యార్థులకు 100% ఫీజు రియంబర్స్మెంట్ జి. ఓ యం. ఎస్ నెం.90 సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఎస్సీ పేద విద్యార్థులకు చంద్రబాబు నాయుడు చేసిన మేలు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు


**ANNEXURE 47**

**FORMAT C-1 TO C8 AND CA**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and Address of Candidate : **KONDRU KIRAN KUMAR, S/ODANAIAH, R/O.D.No.5-9-1/2,** Jayanthipeta, Perala, Chirala Municipality -523157.

Name of the Political Party : **INDEPENDENT**

(Independent candidates should write

Name of the Election : **Elections to house of people**

Name of the Constituency : **15-Bapatla Parliamentary constituency.**

I, Kondru Kiran Kumar, (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl.No. | Name of the Court | Case.No.& dated | Status of Case(S) | Section(s) of Acts concerned and brief description off offence(s) |
|---|---|---|---|---|
| 1. | VII Addl Dist and Sessions Judge Court Ongole SCSPL 51/2021 | Cr.No.336/2019 II Town police Station 22-12-2019 | Pending Trial | 143,147,148,307, r/w 149 IPC, 3(2) 9va) SCST POA Act Kondru kiran and others alleged to have insulted the complain by abusing by caste name and assaulted him with iron rod on his head with intention of murdered him |
| 2. | JC.C.No.139/2017 Addl. Jr. Civil Judge Court | 143,452,427,323, 506, r/w 34 IPC 26-12-2018 | Pending trial | 143,452,427,323,506, r/w 34 IPC on 26.12.2018 at about 3.00 pm Dileep and 2 others beat the complainant with hands and legs after that when he was proceeding to Karamchedu another 15 members surrounded him and beat him with hands and legs |

**(2) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of the Court & date(s) of order (s) | Description of offences (s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

Sd./- **KONDRU KIRAN KUMAR,**

PARLIAMENTARY CONTESTING CANDIDATE

15-BAPATLA PARLIAMENTARY CONSTITUENCY.

## టీడీపీ అభ్యర్థి ఉగ్ర సమక్షంలో చేరికలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు బోయినమాలకొండయ్య(జానీ) మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బుధవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు టిడిపిలో చేరిన జానీకి కండువా వేసి ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటున్నట్లు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, బోయేళ్ళ నారాయణరెడ్డి, యం.సురేష్, బోయిన మహేంద్ర, బి.మాలకొండయ్య, మన్నేపల్లి కార్తీక్, బోయి నరాయుడు, తోట మౌలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో పాపినేనిపల్లె గ్రామస్తులు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్ధవీడు మండలం పాపినేని పల్లె గ్రామానికి చెందిన మీనిగే శేషయ్య, భూపని రామయ్య, మండ్ల మల్లిఖార్జున, తదితరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో పాపినేనిపల్లె పంచాయతీలో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చినందుకు కృషి చేస్తామన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను సన్నద్ధం చేసిన జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: మే 13 సోమవారం రోజున జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులను సన్నద్ధం చేసేందుకు మే 8 న బుధవారం రోజున బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ఎన్ఫోర్స్మెంట్ గురించి, ఎన్నికల జరిగి కౌంటింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు.రౌడీ షీటర్లు, పాతనేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం వున్న వారిపై నిరంతర నిఘా ఉంచాలి. ఎన్నికల ముందు రోజు వరకూ ప్రతి గ్రామంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించాలి. హొటల్స్, లాడ్జి లను తనిఖీ చేస్తూ అనుమానితులు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి. ప్రతి అధికారి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ఉండాలి. పోలింగ్ కేంద్రం వద్ద ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలుగజేస్తే వారిపై సెక్షన్ 131 ఆర్ పి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ఎక్కడైనా ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత అధికారులు బాధ్యులవుతారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లాలోని ఉన్న పోలీస్ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది సంక్షేమ బాధ్యతలు మన పైనే: జిల్లా ఎన్నికల అధికారి

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులంతా సంసిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికల నిర్వహణపై వివిధ విభాగాల నోడల్ అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి. టీంలు మరింత పటిష్టంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఎస్.ఎస్.టి. టీంలు తనిఖీ చేసే ప్రాంతాలను ఎప్పటికప్పుడు మార్చాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా నగదు, మద్యం, ఆభరణాలు వంటి బహుమతులు, ఇతర వస్తువులను పంపిణీ చేయడాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డులన్నీ ఓటరు చిరునామాలకు పంపామన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని రకాల శిక్షణలు పూర్తయ్యాయన్నారు. 12వ తేది ఉదయాన్నే ఆయా నియోజకవర్గాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద



పోలింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ యంత్రాలు, సామగ్రి తరలించడానికి ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రి ప్రతి పోలింగ్ కేంద్రానికి నూరుశాతం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, ఎస్.ఎస్.టి. టీంలు ప్రయాణించే ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోలింగ్ రోజు వినియోగంలోకి రాని ఈవీఎంలు, రిజర్వ్ ఈవీఎంలను బాపట్ల మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ నకు తరలించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సక్షం వెబ్ సైట్ లో ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారికి పోలింగ్ రోజున ఇంటి వద్దకు వాహన సౌకర్యం కల్పిస్తామన్నారు. పలు అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల జీవితాల్లో వెలుగులు మా లక్ష్యం: పి. రెష్మీ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం క్రూపా నగర్ లోని యానాది కాలనీ, మహాత్మాజీ పురం కాలనీలను సందర్శించి యానాది కుటుంబాల సమస్యలు తెలుసుకున్న బాపట్ల టిడిపి పార్టీ ఎంపి అభ్యర్థి తేనేటి వెంకట కృష్ణ ప్రసాద్ కుమార్తె పి రెష్మీ. యానాది మహిళలకు, చేతి వృత్తులలో ట్రెయినింగ్ ఇప్పించి, గవర్నమెంట్ ద్వారా లోన్స్ ఇప్పించి, వారు తయారుచేసిన వస్తువులను వేరే కంపెనీలు కొనుక్కొనే విధముగా, చదువులు మధ్యలో ఆపేసిన వారు, జాబ్ రాకుండా ఖాళీగా ఉన్న వారికి ట్రెయినింగ్ ఇప్పించి, వారికి జాబ్స్, లోన్స్ ఇప్పించి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధముగా, యానాది కార్పొరేషన్, మత్య శాఖ ద్వారా అర్హులైన వారికి రిక్షా బండ్లు, సైకిల్ తోపాటు వల, టివిఎస్ ఎక్స్ ఎల్ తో ఐస్ బాక్స్ లు, ఇతర వ్యాపారాలు చేసే వారికి లోన్స్ ఇస్తామని అమె హామీ ఇచ్చారు. అందుకని, యానాది ప్రజలందరూ టిడిపి, జనసేన, బిజెపి ఎన్ డి ఏ కూటమి మద్దతు తెలిపి బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేనేటి వెంకట కృష్ణ ప్రసాద్ కి, అదే విధంగా ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ కి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడు ను సిఎం గా చేసుకుందామని బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ కుమార్తె పి రెష్మీ కోరారు.ఈ సందర్భంగా యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.... గత 5 సంవత్సరాలుగా యానాదులకు ఇచ్చిన హామీలు మరచి పోయి, ఏలాంటి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, లోన్స్ ఇవ్వకుండా కరోనా టైంలో పనులు లేక దుర్భర జీవితాన్ని అనుభవించారు. వారి ఆర్థిక స్థితి గతులు మెరుగుపడాలనా వారికి యానాది కార్పొరేషన్ ఏర్పాటు అవసరం. దీని ద్వారా యానాది ప్రజలకు 90% సబ్సిడీతో వారికి నచ్చిన వ్యాపారం చేసుకొనుటకు, లోను లు ఇప్పించ వచ్చును. కాబట్టి, యానాది ప్రజలు యానాది కార్పొరేషన్ ఏర్పాటుకు, యానాదుల అభివృద్ధికి మేము ఎన్ డి ఏ కూటమైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీ కూటమికి మద్దతు తెలుపుతున్నాం. కాబట్టి, మీరందరూ టిడిపి పార్టీకి మద్దతు తెలిపి వారికి ఓటు వేయాలని అయన కొరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అనంత మెహన్, చెవూరి శ్రీను, జంపని సాంబయ్య, నంబూరు సాంబయ్య, గందళ్ళ పద్మ, తుపాకుల కోటేశ్వరరావు తదితర యానాది నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో వెంకటరామిరెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీ వైఎస్ఆర్‌సీపీ పార్టీ ప్రచార కార్యక్రమంలో యర్రం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎర్రం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి పార్లమెంటు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటు చేయుచున్నారు. ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై వేసీ వేయించి అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాలుగుల్ల హనుమంతరెడ్డి, కార్యకర్తలు ర్యాలీగా బయల్దేరి ప్రచారాన్ని విజయపథంలో నడిపించారు.

## అనగాని గెలిస్తే మన అందరికీ అండగా ఉంటాడు

**-డాక్టర్ అనగాని కమల**



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ గెలిస్తే ప్రజలందరకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తాడు అని సత్యప్రసాద్ సోదరి డాక్టర్ అనగాని కమల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని గూడవల్లి గ్రామంలో ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ను గెలిపించాలని ఆయన సోదరి కమల ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటికి వెళ్లి సూపర్ సెక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకి ఓటేసి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దండమూడి ధరణి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు గోగునేని సీతారామయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, గడ్డిపాటి వెంకట్, ఆలపాటి మహేందర్, ఆలపాటి నరేంద్ర, మేక మహేష్, ఆల పాటి వెంకటలక్ష్మి, భట్టిప్రోలు నిరంజన్, కనగాల నాగరాజు, కోట వాన శ్రీ, గోగినేని నిర్మల, గోగినేని నీరజ, ఆలపాటి శిరీష, ఆలపాటి రాణి, గడ్డిపాటి లక్ష్మీ కుమారి, అద్దంకి తిరుపతమ్మ, సాంబశివరావు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం... చంద్రబాబును సీఎం చేసుకుందాం

- బడుగు బలహీనుల అభ్యున్నతి చంద్రబాబుతోనే
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ

పామూరు, మేజర్‌న్యూస్: ఒక ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సంక్షోభంలోకి నెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి అరాచక దౌర్జన్య పాలన గద్దె దించేందుకు 13న ఓటర్ మహా శ్రేణులు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకోవాలని మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని రావిగుంటపల్లి ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ఓటర్ల ఇంటింటికి వెళ్లి



చంద్రబాబు ప్రవేశపెట్టిన మహాశక్తి, సూపర్ సిక్స్, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెల ఆడబిడ్డకు 1500 రూపాయలు, వృద్ధులకు వితంతువులకు నెలకు 4000 పెన్షన్ వంటి పథకాలు ఓటర్లకు తెలిపారు. కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో కాలనీలోని వృద్ధులు వితంతువులు సమస్యలను మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ దృష్టికి తీసుకువచ్చారు. అమ్మా మేమేం తప్పు చేశాం మేము గత ఎన్నికలలో సైకిల్‌కి ఓటు వేసినందుకు మాకు అందవలసిన పింఛన్ కూడా అందకుండా నిలుపుదల చేశారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. చలించిపోయిన ఆమె టిడిపి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే పించే ఉంటే పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలు అన్నింటిని అందించే బాధ్యత తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పువ్వాడి తిరుపతమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఎంపీగా, నారా చంద్రబాబు నాయుడును సీఎంగా అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరభద్రాపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో బుధవారం 221 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ డొక్కు శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమం లో తెలు గుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పసుపులేటి పిచ్చియ్య,మద్దుల గోవిందరాజులు,ఆదిన తాండవ కృష్ణ,మద్దులవెంకట సుబ్బారావు,డొక్కు శివప్ర సాద్, సోమేశ్వరరావు,కౌతరపు పార్థ సారధి,గొట్టుముక్కల కృష్ణవంశీ,బషీర్,కే వెంకటేశ్వరరావు, డొక్కు తిరుమలేషు,డొక్కు సుమంత్,సమీర్ మహమ్మద్ పాల్గొన్నారు.

## జగన్‌ను చిత్తుగా ఓడించండి: పువ్వాడి, ఏలూరి



పామూరు, మేజర్‌న్యూస్: ఒక ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మంది వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వర్లు,పువ్వాడి తిరుపతమ్మ మాట్లాడుతూ రాక్షస పాలన నుంచి బయట పడేందుకు 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి లకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రాపురం పంచాయతీ సర్పంచ్ పువ్వాడి జయమ్మ, మండల టిడిపి నాయకులు పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, టిడిపి యూనిట్ ఇన్చార్జి గొడుగులూరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పూనాటి భాస్కర్, చల్లగాలి జయరావు, గంధం గురవయ్య, కొణిజేటి వెంకట రామయ్య, రామగిరి చిన్న సిద్దయ్య, రాయుడు, దేవరకొండ చెన్నై కృష్ణయ్య, షేక్. చిన్న ఖాజావలి, చీమలదిన్నె పెద్ద రత్తయ్య, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ వస్తే భూములు లాక్కోవడం ఖాయం

- మా భూములపై మీ పెత్తనం ఏంది ?
- భూములను కట్టబెట్టేందుకే భూ యాజమాన్య హక్కు చట్టం
- మీడియా సమావేశంలో తెలుగు రైతు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధికారంలోకి వస్తే మన భూములన్ని లాక్కుంటారని తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూయాజమాన్య హక్కు చట్టం తీసుకువచ్చిందని మన తాత ముత్తాతల భూములపైన నీ పెత్తనం ఏందని ఇదేమైనా మీ జాగీరా అని 13న జరిగబోయే ఎన్నికలలో సీఎం జగన్‌కు బుద్ధి చెబుదామన్నారు. పాసుబుక్కులు, అడంగల్ పత్రాలు తీసుకుంటారని వాటిని తాకట్టు పెట్టుకొని ప్రభుత్వం అప్పులు తెచ్చుకుంటుందని అందుకోసమే జగన్ బొమ్మను కూడా ముద్రించారన్నారు. మన ఆస్తుల భూములను లాక్కునే జగన్ కావాలా మన ఆస్తుల భూములకు విలువ పెంచే నారా చంద్రబాబునాయుడు కావాలా అనేది ప్రజలు తెలుసుకోవాలన్నారు. . రైతులకు నష్టం కలిగించే 512 జీవోను తక్షణమే రద్దు చేయాలన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే ఈ చట్టాన్ని జగన్ ఎందుకు అమలు చేస్తున్నాడని ప్రశ్నించారు. ఈ చట్టం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కోర్టు కు వెళ్లే అవకాశం లేకుండా రెవెన్యూ అధికారుల కే అధికారం కట్టబెట్టడం అన్యాయం అన్నారు. రాజ్యాంగ హక్కులను సైతం తుంగలో తొక్కి రైతులు ప్రజలను ఇబ్బందిలకు గురి చేసే ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని అన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాలు నాన అగచాట్లు పడ్డారన్నారు. రాష్ట్రంలో రావణ రాజ్యం పోయి రామరాజ్యం రానున్నదన్నారు. రక్షస వైసీపీ పాలనను తరిమి కొట్టేందుకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. 13న జరుగు ఎన్నికలలో ఎన్డీఏ కూట మి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాల న్నారు.టిడిపి కనిగిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నికలలో అఖండ విజ యం సాధించడం ఖాయం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిలకు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్నే: వరికూటి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతూ,సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మరలా తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామ పార్టీ శ్రేణులు ఊరేగింపుగా గ్రామంలోనికి నాయకులను తీసుకువెళ్లారు.దారి వెంటపూల జల్లులు కురిపించారు.డిజె సౌండ్స్,టపాసులతో యువత సందడి చేశారు.పలుచోట్ల మహిళలు నాయకులకు హారతులు ఇచ్చి దీవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కాని ఎన్నికల హామీలు చెప్పి ప్రజలను మోసం చేసే మనిషి జగనన్న కాదని చేయగలిగినవే చెబుతారని, చెప్పాడంటే చేస్తాడని మాట తప్పే మనిషి జగన్మోహన్ రెడ్డి కాదని అయనన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందుపరిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికేదక్కుతుందన్నారు.సుపరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోని కి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.అందుకోసం ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మైన మా ఇరువురిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చన్నయ్య,భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్య శాస్త్రి,సూరేపల్లి-భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ లు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు,గుమ్మడి సాంబ శివరావు, పడమట శ్రీనివాసరావు,వేల్పూరి బాలసు బ్రమణ్యం (చిన్నారి)మేడూరి వీరయ్య,దాసరి గోపాలరావు, యర్రంశెట్టి రాంబాబు,జవ్వాది కోటయ్య, సంకటి శ్రీనివాసరావు,మద్దుల గిరి,యం రాంప్రకాష్ మండల పరిధిలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లులో నిత్యవసరాలు అందచేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వవికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో వేటపాలెం దేశాయిపేట వాస్తవ్యులు బ్రహ్మశ్రీ సిద్ది నాగ సోమేశ్వర శర్మ వారి సతీమణి నాగ హేమలత, ముద్దుల తనయ నాగ వెంకట లోచన పుట్టినరోజు సంధర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఒంగోలు హౌసింగ్ బోర్డు బొమ్మరిల్లు అనాధ శరణాలయంలో విద్యార్థులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ పోతులూరి శివ బ్రహ్మచార్యులు, పెరమన కమలాకర్ వంకేశ్వరం గోవింద్, బొమ్మరిల్లు నిర్వాహకురాలు రాజ్యలక్ష్మి, కాసీం, పలువురు పాల్గొని చిరంజీవి సిద్ధి నాగవెంకట లోచనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన వారికి శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ గౌరవ కార్యవర్గ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేశారు.

## వైసీపీలో భారీగా చేరికలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రూరల్ గ్రామాల్లో జోరుగా టీడీపీ నుంచి వైఎస్ఆర్సిపి లోకి చేరికలు కొనసాగుతున్నాయి. తొర్రగుడిపాడు గ్రామంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో వేల్పుల నాగేశ్వరావు, ఆడక అంకయ్య, గద్దల అబ్రహం, మెన్నేం పోతురాజు, మెన్నేం ఆంజనేయులు, దమ్మాల అంజయ్య, పులి బాలకోటయ్య 10 కుటుంబాలు టీడీపీ నుండి వైఎస్ఆర్సిపిలో చేరాయి, సంతనూతలపాడు వైస్సార్సీపీ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో వారికి మంత్రి నాగార్జున పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ యద్దనపూడి ఆంజనీ దేవి తదితరులు పాల్గొన్నారు

## గంజాయిపై ఉక్కుపాదం మోపుతా: వేగేశన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సంకీర్ణ ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని బాపట్ల నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ రాజు తన ప్రచారంలో జోరుని పెంచారు.




**FORMAT C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.) Name and Address of candidate: **SHAIK MASTAN VALI S/o MIRASAHEB**, Door No.6-242, ERUVURU ROAD, PAMURU VILLAGE & MANDAL , PRAKASAM DISTRICT, ANDHRA PRADESH. Name of Political Party: **INDIPENDENT,** Name of Election : **GENERAL ASSEMBLY ELECTION-2024 for A.P.STATE** *Name of Constituency : **113 - KANIGIRI ASSEMBLY CONSTITUENCY I, SHAIK MASTAN VALI,** a candidate for the above mentioned election, declare for public information the following details my criminal antecedents.

| Pending Criminal Cases | | | | Details About Cases On Convicting for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| S.No | Name of Court | Case no.and Status of Case | Section(S) of Acts Concerned and brief description of offence(S) | Name of Court & Date(S) order(S) | Description of offence (s) & Punishment imposed |
| 1 | Kanigiri | Cr.No.219/2021 Pamur P.S | 188,143,341,285 IPC | Un Lawful Assembld in a Publlic Place | NO |
| 2 | Kanigiri | Cr.No.53/2022 Pamur PS | 341,324,323, R/W 34 IPC | Wrong ful Restrain out | No |
| 3 | Kanigiri | Cr.No.199/2022 Pamur P.S Rowdy sheet | 447,427,506 R/W 34 IPC | Threatened To the complaint | No |

**Sd/- SHAIK MASTAN VALI**
**113-KANIGIRI ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH**

# వేమిరెడ్డిని విమర్శించే హక్కు సాయిరెడ్డికి లేదు : ఇంటూరి

- వైకాపా ముస్లింలను మోసం చేసింది - ముస్లింలను మేము కాపాడుకుంటాం
- వైసీపీ గజదొంగల పార్టీ - కోర్టు విషయంలో మీ బురిడీలు ప్రజలు నమ్మడం లేదు



కందుకూరు, మేజర్ న్యూస్ : మా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు విజయసాయి రెడ్డికి లేదు అని రాష్ట్ర సంపదను, వనరులను దోచుకోవడంలో ఫస్ట్ మార్కు సాధించిన విజయసాయిరెడ్డి రాజకీయాల్లో మచ్చలేని వేమిరెడ్డి ని విమర్శించడం పై టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డరు. TDP కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో నాగేశ్వరావు మాట్లాడుతూ వేమిరెడ్డి డబ్బులు ఇచ్చి వైసిపి నేతలను కొంటున్నట్లు నిన్న ఉలవపాడులో మాట్లాడారు. ఓటమిని ముందే గ్రహించి మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లు అర్థమవుతుంది అన్నారు. సూట్ కేస్ కంపెనీలను సృష్టించి, చీకటి సామ్రాజ్యాన్ని నడిపినందుకే మిమ్మల్ని 16 నెలలు జైల్లో పెట్టారు. దేవాలయాలు కట్టించినందుకు మిమ్మల్ని జైల్లో పెట్టారా ఏంటి అని ప్రశ్నించారు.

**ముస్లింలను మోసం చేసింది వైసిపి....**

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు వెనక్కి తీసుకుంటారని, చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని దుష్ప్రచారం చేస్తున్నారు. బిజెపి, టిడిపి కలయిక వల్ల ముస్లిం సమాజానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. చంద్రబాబు స్వయంగా దానిపై వివరణ ఇచ్చారు కూడా. టిడిపి హయాంలో ముస్లిం మైనారిటీల కోసం అమలవుతున్న అనేక పథకాలను నిలిపివేసి వారిని మోసం చేసింది వైసీపీయే కదా అని నాగేశ్వరరావు అన్నారు. టిడిపి దొంగల పార్టీ అని మాట్లా డారు. వాస్తవానికి మీ వైసీపీ పెద్ద గజదొంగల పార్టీ. రాష్ట్రంలో మీరు దోచుకోనిది ఏదో చెప్పండి ? ఇసుక, మట్టి, కొండలు... ఇలా సర్వం స్వాహా చేశారు. వైజాగ్ లో మీరు దోచుకున్న భూములు, కొండలకు మీరు కొట్టిన గుండ్లే అందుకు సాక్ష్యం అని విమర్శించారు.

**వైకాపా బురిడీ వేషాలు ప్రజలకు తెలుసు....**

రామాయపట్నం పోర్టు విషయంలో మీరు చెప్పేవన్నీ అబద్ధాలే. వెనుకబడిన కందుకూరు ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడ మేజర్ పోర్టు కట్టడానికి చంద్రబాబు గారు ఆలోచిస్తే మీ ముఖ్యమంత్రి మైనర్ పోర్టుగా మార్చేశారు. దాదాపు 7000 ఎకరాలను మీ అల్లుడికి ధారాదత్తం చేసేందుకు పెద్ద స్కెచ్ వేశారు. మీ బురిడీ వేషాలు ఎవరికీ తెలియవు అనుకుంటున్నారా ? అని నిలదీశారు. 2019 ఎన్నికలకు ముందు ఇలాంటి కట్టుకథలు చాలా చెప్పి ప్రజల్ని మోసం చేశారు. ఈసారి ప్రజలు నమ్మరు. కందుకూరులో వైసీపీ ఓటమి ఖాయమైపోయింది అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కంద్రా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

- గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు బ్రహ్మరథం - గొట్టిపాటి లక్ష్మికి మద్దతుగా ఎన్.ఆర్.ఐలు ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని, మరల రాష్ట్రం వికాసం వైపు మారాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అని ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని మారెడ్డి పల్లి, చందలూరు, పులిమివారిపల్లి, బట్టువారిపల్లి, చందలూరు ఎస్సి కాలనీ, లింగన పాలెం, తుమ్మెదలపాడు, గ్రామాలలో దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో వలసలు ఎక్కువగా ఉన్నాయని వలసలు నివారణకు వైకాపా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఎన్నికల సమయంలో ప్రజలకు మధ్యం, డబ్బులు ఏరా చూపి తమ పబ్బం గడుపుకుంటున్నారని, ఇరవై సంవత్సరాలు నుండి రాజకీయాలలో ఉంటున్నామని చెప్పుకునే





నాయకులు నియోజకవర్గంలో వాళ్ళు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పలేరని, అసలు అభివృద్ధి చేస్తే కదా చెప్పుకోవటానికి అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

**ఎన్ఆర్ఐల విభాగం పోస్టర్ ఆవిష్కరణ........**

చంద్రబాబు రావాలి మా యువతకు భరోసా కావాలి ఎన్నారై తెలుగుదేశం వింగ్ బుధవారం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ ఎన్. ఆర్. ఐ విభాగం పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్ పాల్గొన్నారు. యూఎస్, యూకే నుండి బాబు గెలుపు కోసం మా భవిష్యత్తు కోసం ఎన్నికల ప్రచారానికి వచ్చామని ఇందులో భాగంగా దర్శిలో కూటమి అభ్యర్థి అయిన లక్ష్మి గెలుపు లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్లు వారి వివరించారు మేము ఈరోజు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేసి ఉన్నత స్థానంలో ఉన్నామంటే ఆరోజు ముందుచూపుతో మన చంద్రబాబు నాయుడు ఐటీ రంగా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే కారణమని వారు వివరించారు ఆంధ్ర రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి హైదరాబాదు విశాఖపట్నం నగరాల్లో ఐటి అబ్బులను తెచ్చిన ముందుచూపు ఉన్న మహానేత అని కొనియాడారు హైదరాబాదులో సైబర్ టవర్ చంద్రబాబు ఐటీకి ఇచ్చిన ప్రోత్సాహానికి చిహ్నం అన్నారు గచ్చిబౌలిలో అడుగడుగున ఐటీ అభివృద్ధి చెందిందంటే చంద్రబాబు ఐటీ రంగానికి చేసిన సేవని కొనియాడారు ఆనాడు బిల్ గేట్స్ తో మాట్లాడి ఐటి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు ఎన్నికల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందన్న నమ్మకం మాకు బలంగా ఉంది చంద్రబాబు నాయుడు, లక్ష్మీ దర్శికి భరోసాగా నిలిచారు. ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తన ఎన్నికల ప్రచారంలో పాల్గొని తన విజయానికి కృషి చేస్తున్న ఎన్ఆర్ఐలకు కృతజ్ఞతలు తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విన్నవించుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమితోనే ప్రజా సంక్షేమం

## రాచపూడి గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి ఎన్నికల ప్రచారం



అద్దంకి, మేజర్ న్యూస్: తెదేపా, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమితోనే ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.కొరిశపాడు మండలంలోని రాచపూడి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ బుధవారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల కాలంలో ఎవరి




జీవితాల్లో మార్పు రాలేదని అందరూ తీవ్రంగా దెబ్బతిన్నారని, ఊరు వాడ ఏకమై మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుదంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి వైసిపిని బంగాళఖాతంలో కలపాలన్నారు. జగన్ రెడ్డి రాతియుగం పోయి తెలుగుదేశం, బిజెపి,జనసేన స్వర్ణయుగం తెలుగుజాతికి రావాలని, జగన్ రెడ్డి ఒక్క చాన్స్ నమ్మి ఒకసారి రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాలని, మనం వేసే ఒక్క ఓటు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకి బాటలు వేస్తుందన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేసే నాయకుడుని కాకుండా సంపద సృష్టించి మన కాళ్ళ మీద మనం నిలబడి సంపాదించుకునే విధంగా బంగారు బాట వేసే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ద్వారానే మహిళాభివృద్ధి

- గొట్టిపాటి ఝాన్సీ

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగడం కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి



ఝాన్సీ అన్నారు. మండలంలోని జాగర్లమూడి వారి పాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గొట్టిపాటి ఝాన్సీ కి గ్రామంలోని మహిళలు హారతి పడుతూ ఘన స్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఇంటింటికి వెళ్లి ఓటర్లని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటువరకు తెలుగుదేశంపార్టీ పాలనలో తీసుకున్న



నిర్ణయాలేనని తెలిపారు. ఆడ పడుచులకు స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కల్పించాలన్నదే తెలుగుదేశంపార్టీ ఆశయమని అన్నారు. ప్రతిమహిళ ఆర్థికంగా ఎదగడం, మహిళలకు భద్రత, యువతకు బంగారు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని అని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే అనగానికి ఆత్మీయ ఘన స్వాగతం

**అడుగడుగున హారతులు. ..ఆశీర్వాదాలు**

**గ్రామాలలో అనగానికి ప్రజల బ్రహ్మరథం**

**టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి**

**ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**

రేపల్లె మేజర్‌న్యూస్: ప్రజలే నా కుటుంబం... నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం, అందరి వాడిగా పేరుగాంచిన ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ కు గ్రామాలలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధ వారం మండలంలోని రుద్రవరం, పెనుమూడి, చాట్రా గడ్డ మైనేనివారిపాలెం, బొబ్బర్లంక, చోడాయిపాలెం, పిరాట్లంక గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇస్తూ ఆశీర్వదించారు. అన గాని నాయకత్వం వర్ధిల్లాలంటూ అనగాని తోనే గ్రామాల అభివృద్ధి అంటూ నినాదాలు చేస్తూ ప్రజలు పూలమాలలతో స్వాగతం పలికారు. మా పల్లెలు మెచ్చిన నాయకుడు అనగాని అంటూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ

**టిడిపితోనే గ్రామాలలో అభివృద్ధి ..**

తెలుగుదేశం పార్టీలోనే గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం తెలుగుదేశం, జన సేన, బిజెపి కూటమిగా ఏర్పడి రాక్షస పాలనపై పోరాడుతున్నామని చెప్పారు. ప్రశాంతమైన గ్రామాలలో అశాంతిని కలుగజేసే విధంగా నాటుసార, గంజాయి, జూద క్రీడలకు అడ్డాగా మార్చిన ఘనత వైసిపి నాయకులదని ధ్వజ మెత్తారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు యువకులు రైతులు నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ఈమేరకు సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు.

**సంక్షేమ పథకాలు అమలు ...**

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమం కోసం పలు పథకాలను అందిస్తామన్నారు. వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు అందజేస్తామ న్నారు. ఆడపడుచుల ఆర్థిక స్వావలంబనకు 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళలకు, నెలకి రూ.1500, ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళలకు ఉచిత ప్రయాణం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకి రూ.3000 భృతి, తల్లికి వందనం కింద ఎంత మంది బిడ్డలు ఉన్నా, ఏడాదికి ఒకో బిడ్డకు రూ.15,000, ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ 20000 పెట్టుబడి సాయం వాలంటర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10 వేలు, ఉచిత ఇసుక పాలసీ అమలు, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ఏర్పాటు, భూహక్కు చట్టం రద్దు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచిత కుళాయి కనక్షన్ ఇచ్చి, స్వచమైన నీరు, బీసీ రక్షణ చట్టం అమలు, పూర్ టు రిచ్ ద్వారా ప్రతి పేద వాడిని సంపన్నులని చేయడం, చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200, మరమగ్గా లుంటే 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. కరెంటు చార్జీలు పెంచమని, బీసీలకు 50 ఏళ్ళకే పెన్షన్ ఇస్తామని, ప్రతి పేద వాడికి, రెండు సెంట్ల ఇళ్ళ స్థలం ఏర్పాటు నాణ్యమైన మెటీరియల్ తో మంచి ఇళ్ల నిర్మాణం. పెళ్లి కానుక కింద రూ.లక్ష, విదేశీ విద్య మళ్ళీ వస్తుందనీ, పండుగ కానుకలు వస్తాయనీ చెప్పారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పాలనను తరిమికొట్టేందుకు ఓటు అనే ఆయుధంతో ప్రజలు సైకోపై వేటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనే యులు, జనసేన పార్టీ నాయకులు కమతం సాంబశివరావు, టిడిపి నాయకులు రాజా, కనగాల వెంకటేశ్వరరావు, వీరమాచనేని కృష్ణా రావు, కోలా వీర్రాజు, కోలా సుధాకర్‌రావు, గొడుగు రాధా కృష్ణ,కమతం శివ, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల రాజును దీవించండి

## దేవాలయాల్లో శ్రీపతి కుటుంబం ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజును దీవించాలని శ్రీపతి ప్రకాశం దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన విజయాన్ని ఆకాంక్షిస్తూ కందుకూరు అసెంబ్లీలోని మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందుకూరు టౌన్‌లో అంకమ్మ తల్లి దేవస్థానంలో అర్చన చేసి ప్రత్యేక పూజలు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల పేద ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని, రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. 1988 నుండి 1992 వరకు నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ పేదల పట్ల మక్కువ కలిగి ఆనాటి పొదుపు లక్ష్మి రాజు మేధస్సుతో ఈరోజు డ్వాక్రాగా రూపాంతరం చెందింది. దీనివల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా 40 కోట్ల మంది మహిళలకు జీవన ఉపాధి సొంతంగా పేద మహిళలు ఏర్పరచుకుంటు న్నారు. లింగసముద్రం మండలంలో కాంగ్రెస్ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు బుడేవారిపాలెంలో ఎస్సీ ఎస్టీ కాలనీలు సందర్శించి కాంగ్రెస్ పార్టీ వస్తే ఐదు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. గ్యాస్ 500 రూపాయలకే ఇస్తామని లక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు సంవత్సరానికి 1,10,000 కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు కావున హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కేవి ప్రసాద్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, అంబేద్కర్ ఆలోచన సమితి జిల్లా అధ్యక్షులు కే. రాజారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, తెలంగాణ పిసిసి కార్యదర్శి బాలు అన్న, అంబేద్కర్ యువత అధ్యక్షులు నరేష్ కుమార్, డాక్టర్ శ్రీపతి సురేష్, డాక్టర్ నావూరి రాంబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు మిర్యాల పవన్ కుమార్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ పిలుపు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు రాష్ట్రానికి దార్శనికుడు దిశ నిర్దేశం తెలియజేసే ఐటీ రంగాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పరుగులెత్తించిన మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని హర్షవర్ధన్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని నైపుణ్యం ప్రతిభ ఉన్న వారి సైతం సరైన ఉద్యోగం లేక ప్రతిభను కోల్పోతున్నారని హర్షవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు టిడిపి మేనిఫెస్టో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకుంటారని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంటు టిడిపి మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి నాగు బో తు సుజాత మండల టిడిపి అధ్యక్షుడు గాడి పత్రి వెంకటరావు మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ ముత్యాల శ్రీనివాసరావు కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలి**

**10, 11 తేదీల్లో పోలింగ్ కేంద్రాల శుభ్రతపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో దినేష్‌కుమార్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు, సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం ఆయన ప్రకాశం భవనం నుంచి అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, ఏ.ఆర్.ఓ.లు, ఎం.పి.డి.ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి వసతులు తదితర అంశాలపై ఆయన ఆరాతీసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీ కరించేలా బారికేడ్లు, లైటింగ్, మైక్ సిస్టమ్, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయ పడేలా హెల్ప్ డెస్క్, వైద్యశిబిరము, త్రాగునీరు, వాహనాలకు పార్కింగ్ సదుపాయము తదితర విషయాలలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటున్నందున పోలింగ్‌కు ముందురోజే సిబ్బంది చేరుకుంటారు కాబట్టి వారి వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి తగిన వసతి, ఆహార సదుపాయాలు కల్పించడంపై మరింత దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉన్నామనే భరోసాను స్థానిక బి.ఎల్.ఓ కల్పించాలని కలెక్టర్ చెప్పారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకులు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎలాంటి సామగ్రి లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 10, 11వ తేదీలలో పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేయడానికి జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని బి.ఎల్.ఓలు ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారు లకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రం, పరిసరాలు మొత్తం కవర్ అయ్యేలా సి.సి.టి.విలు ఏర్పాటు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఎన్నికల ప్రచారం పూర్తయిన తరువాత స్థానికేతరులెవరూ ఆయా ప్రాంతాలలో ఉండకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సత్వరమే సమాచారం పంచుకునేలా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేసే సిబ్బంది అందరితో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## మండలంలో వైసీపీ నాయకుల విస్తృతప్రచారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డిలను ఆశీర్వదించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీని గెలిపించాలని కోరుతూ బుధవారం సిఎస్ పురం పట్టణంలో నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైసీపీ మేనిఫెస్టోను వివరిస్తూ రాష్ట్రంలో సంక్షేమపథకాలు కొనసాగాలంటే తిరిగి ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైసిపి అభ్యర్థులను గెలిపించి జగనన్న సంక్షేమపాలనకు అవకాశం కల్పించాలని కోరుతూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మిని గెలిపించండి

**- ప్రముఖ సినీ హీరో నిఖిల్ యాదవ్**



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని గెలిపించాలని ఇన్ స్ట్రాగ్రామ్ ద్వారా ప్రజలను ప్రముఖ సినీ హీరో నిఖిల్ యాదవ్ కోరారు. గొట్టిపాటి లక్ష్మి తాత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు, లక్ష్మి నాన్న గొట్టిపాటి నరసయ్య, బాబాయి, అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవి గత నలభై సంవత్సరాలు నుండి ప్రజా సేవలో ఉన్నారని నాలుగో తరం గొట్టిపాటి లక్ష్మి అని అన్నారు. అవినీతి మరక లేని కుటంబం గొట్టిపాటిది అని అన్నారు. గొట్టిపాటి లక్ష్మితోనే దర్శి అభివృద్ధి సాధ్యం అన్నారు. గొట్టిపాటి లక్ష్మి ప్రజలకు అందుబాటులో ఉండి, దర్శిలో సూపర్ స్పెషల్టీహాస్పిటల్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయటానికి గొట్టిపాటి కుటుంబం నిర్ణయించుకున్నారని అన్నారు. దర్శి నియోజకవర్గంలోని ప్రజలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ఓట్లు వేసి గెలిపిస్తే దర్శి అభివృద్ధి జరుగుతుందని సినీ హీరో నిఖిల్ యాదవ్ అన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతాపురం పంచాయతి నారాయపల్లి గ్రామంలలో మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రజిని విస్తృత పర్యటన సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో మరిన్ని సంక్షేమ పథకాలు కావాలంటే నారా చంద్రబాబు నాయిడు ముఖ్యమంత్రి కావాలని కాబట్టి అందరూ తప్పనిసరిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అలానే ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కనిగిరి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఈవీఎం నమూనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమం లో పంచాయతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి కృషి చేయండి: ఎమ్మెల్యే డాక్టర్ స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాసులు రెడ్డి విజయానికి కృషి చేయాలని కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి సింగరాయకొండ టిడిపి నాయకులకు పిలుపునిచ్చారు. తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని ఎమ్మెల్యే డాక్టర్ స్వామి గృహంలో బుధవారం సింగరాయకొండ మండలానికి చెందిన 25 కుటుంబాలు చెందిన వైకాపా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మాట్లాడుతూ సింగరాయకొండ మండలంలో రోజురోజుకు వైకాపా పార్టీ ఖాళీ అవుతుందని రానున్న రోజులలో వైకాపా పార్టీలో ఉండే వారే లేరని తెలిపారు. తమ ప్రభుత్వంలో సింగరాయకొండ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. సింగరాయకొండ మండలం టిడిపికి కంచుకోటగా ఉందని దానిని ఢీకొట్టటం వైకాపా తరం కాదని తెలిపారు. తాను పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ ఎర్రగొండపాలెంలో నిర్లక్ష్యం చేసినందున ప్రజలు తిరస్కరించటంతో కొండేపి మకాం మార్చారని ఎద్దేవ్ చేశారు. ఈనెల 13న జరుగునున్న ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు పార్లమెంట్ వైకాపా ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించుటకు సింగరాయకొండ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాదర్తి మాధవరావు, విజయ్ కుమార్, ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, చేదేళ్ల రమేష్, చిలకపాటి జనార్ధన్, మునగాల వెంకటేశ్వర్లు, సిహెచ్ అనిల్, నన్నే బోయిన సాయి, ఉడత మణి సుబ్బారావు, బెల్లం రాజు, మాదాల పరమేశ్వరరావు, మద్ది సాని బ్రహ్మయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరాయకొండలో సైకిల్ జోరు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో, బాబు సూపర్ 6 పథకాలు ప్రజా ఆమోదం పొందడంతో వైసీపీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. మండలంలోని సింగరాయ కొండ, సోమరాజు పల్లి గ్రామానికి చెందిన 45 కుటుం బాల వారు ఎన్డీఏ కూటమి ఉమ్మడి తెలు గుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో బుధవారం తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వా మి మాట్లాడు తూ జూన్ లో నారా చంద్రబాబు నాయు డు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని స్వామి అన్నారు. భావితరాల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ఉంటుందని రాబోయే ఎన్నికల్లో ఓటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నీ, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వామి కోరారు. పార్టీలో చేరిన వారిలో సింగరా యకొండ నుండి పామర్తి మాధవరావు, విజయ్ కుమార్, ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, చీదేల్ల రమేష్, చిలకపాటి జనార్ధన్, మున గాల వెంకటేశ్వర్లు, అనిల్, సన్న బోయి న సాయి, ఉడ తమణి సుబ్బా రావు, బెల్లం రాజు, మాదా ల పరమే శ్వరరావు, మధ్య సాని బ్రహ్మయ్యతో పాటు వారికి చెం దిన 15 కుటుం బాల వారు తెలుగు దేశం పార్టీలో చేరా రు. సోమ రాజు పల్లి గ్రామం నుండి తెలు గుదేశం పార్టీలో చేరిన వారిలో సన్నబోయిన బుజ్జి, ఆర్రబోయిన అనిల్, (వాలంటీర్) ఆర్రబోయిన ఆది నారాయణ, వెం కటే శ్వర్లు, నాగేశ్వరరావు, వెంకట్రా వు, వేల్పుల నాగేశ్వ రరావు, చిమట హరి, ఆర్రబోయి న కిరణ్ కుమార్, ఆళ్ల రవీంద్ర, సుధాకర్, ఎస్కే రసూల్, వల్లెపు శేష మ్మ, సంధ్య, సుల్తాన్ భాష, రత మ్మ, విజ యలక్ష్మి వారితో పాటు వారికి చెందిన 30 కుటుంబాల వారు టిడిపి జనసేన బిజెపి కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# రామరాజ్య స్థాపన కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం: మాజీ మంత్రి ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైసిపి అరాచక పాలనతో 30 సంవత్సరాలు వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి రానున్న సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతోనే రామరాజ్య పాలన తో రాష్ట్రం అభివృద్ధి మెరుగుపడుతుందని,తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని,రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమీ అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు.మండలం లోని వెల్లటూ రులో బుధవారం సాయంత్రం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ఆనందబాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు ఇంటింటికి వెళ్లి కూటమి రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు.అధిక సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.అభ్యర్థికి పలు ప్రాంతాలలో గుమ్మడికాయల దిష్టి తీసి, తెలుగుదేశం మహిళలు, జనసేన వీర మహిళలు హారతులిచ్చి,నుదుట తిలకం దిద్ది విజయీభవా అంటూ స్వాగతం పలికారు.వారిని ఉద్దేశించి ఆనం దబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అవినీతి పాలన,జరుగుతున్న అక్రమాలు ప్రతి ఒక్కరూ గ్రహించి రాష్ట్రంలో ప్రభుత్వం మారే విధంగా సహకరించాల న్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిం చడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు అధికంగా ఉద్యోగాలు వచ్చే విధంగా, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా అనేక పథకాల రూపకల్పన చేస్తున్నామన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రూ 20సంవత్సరానికి అందించడం జరుగుతుందన్నారు. జగన్కు ఓటు వేస్తే భూపత్రాలు మన చేతిలో ఉండవని ఈ విషయాన్ని రైతులు గమ నించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో రోడ్ల అభి వృద్ధికి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి,అమరావతి రాజ ధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని,దుర్మార్గమైన ఆలోచనతో జగన్ రాజధాని లేకుండా చేశారన్నారు.కూటమి ప్రభు త్వం రాగానే అమరావతిని రాజధానిగా కొనసాగించేం దుకు ఏర్పాట్లు జరుగుతాయ న్నారు. తనతోపాటు, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాదు ను అధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరారు. ఓలేరు, వెల్లటూరు గ్రామాలకు చెందిన వైసిపి సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానిం చారు.ప్రచార యాత్రలో మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు, నాయకులుమోటూరు పుణ్య శ్రీనివాస రావు, ఎంపీటీసీ వాకా నారాయణ,పమిడిముక్కల సాంబశి వరావు, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు,రాజేష్,కొల్లి రాజా, పరుచూరు భాస్కరరావు,వేములపల్లి జగన్నాథ రావు, మద్దచిన నాంచారయ్య,నాయకులు తూను గుంట్ల సాయి బాబా, ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, కనపర్తి సుం దర్రావు, డొక్కు శ్రీనివాసరావు వెల్లటూరు గ్రామ మరి యు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశం సుభిక్షం:ఎంపీ అభ్యర్థి సుధాకర్ రెడ్డి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: భారతదేశం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఈనెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించడం చారిత్రకావసరమని ఒంగోలు పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి ఈదా సుధాకర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తర్లుపాడు, తుమ్మలచెరువు, కలుజువ్వలపాడు గ్రామాలలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.కె బడే సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంలో, రోడ్డు షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అన్ని విధాల మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మార్కాపురం నియోజక వర్గాన్ని, విద్య, వైద్య, పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘనమైన మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినట్లయితే ప్రతి రైతుకు రెండు లక్ష రూపాయలు బ్యాంకులో రుణమాఫీ చేస్తున్నారు. రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర కలిపిస్తామ న్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2.25 ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతికూలికి రోజుకు 400 రూపాయలు కనీసవేతనం కలిపిస్తామన్నారు. వృద్ధులకు వితంతువులకు, 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్లు అందజేస్తామన్నారు. ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఇల్లు నిర్మిస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, మార్కాపురం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్, సిపిఎం పార్టీ నాయకుడు గుమ్మ బాల నాగయ్య, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎన్ సమక్షంలో పార్టీలో చేరిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని చీమలమర్రి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు జడ సుగుణ రావు, మాగులూరి జయరాజు, జడ యాహోను, జడ చిన్న యాకోబు, అత్యల రామయ్య, మాగులూరి వెలుగొండయ్య, జడ ఏలీయా, అజయ్, ఫీలిఫ్ కుమార్, నితిన్ కుమార్, వైసీపీ నుండి సంతనూ



తలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి రాంబ్రహ్మం, రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ అత్యాల యేసేబు, అవులూరి విజయ్ బాబు, జడ వీరయ్య, తాతపూడి కొండయ్య, జడ అగస్టీన్, జడ దేవ సహాయం, కర్ణ ప్రసాద్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

### - 11వ వార్డు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సైకిల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డు యందు కౌన్సిలర్ లొక్కు రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుని వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో ఆదరణ వచ్చిందని, ఇటీవల ఎన్నికల సందర్భంగా ఉమ్మడి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపై ప్రజల్లో మంచి స్పందన ఉందని ఎక్కడికి వెళ్లినా వార్డులో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డికి, ఒంగోలు



పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి సంక్షేమానికి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## పేదల సంక్షేమ పథకాలు ఒక్క జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం

### - 11వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బెల్లం రమాదేవి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందుకు దూసుకొని వెళ్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి పేద బడుగు, బలహీన వర్గాలకు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా అర్హత కల ప్రతి ఒక్కరికి అందించారని మరల సంక్షేమ పథకాలు అందాలన్న ఒక్క వైయస్



జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ప్రతి ఒక్కరు ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఈనెల 13లో జరుగు సార్వత్రిక ఎన్నికలలో అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారితో గెలిపించి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్, వైయస్సార్సీపీ నాయకులు మనోజ్, అల్లూరయ్య, ఓబులేసు, ఓబయ్య, గుల్ల ఓబులు, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి స్వతంత్ర అభ్యర్థి వెంకట రామిరెడ్డి మద్దతు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు వైసీపీకి ఓటు వేయాలని గిద్దలూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ముడియం వెంకట రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గిద్దలూరు నియోజక వర్గ వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి సమక్షంలో మాట్లాడారు. తాను గిద్దలూరు నియోజకవర్గ స్వతంత్ర



అభ్యర్థిగా బరిలో ఉన్నప్పటికీ, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరిక మేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 13న జరుగును సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు తనకు ఓటు వేయాలని అనుకున్న ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్టీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు.

## 15 కుటుంబాలు టిడిపిలో చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని బిఎన్ కార్యాలయంలో మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామం అంబేద్కర్ కాలానికి చెందిన 15 కుటుంబాలు



వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజనేయులు, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్నమిట్ట ఎన్నికల ప్రచారంలో బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేర్నమిట్ట క్రిస్టియన్ పాలెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయ్ కుమార్‌ని, బాపట్ల పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ





టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే యామిని బాల, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి బాబు ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట డివిజన్‌ల టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, క్రిస్టియన్ పాలెం నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే అర్హులందరికి సంక్షేమ పథకాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని తొమ్మిదో వార్డులో ముద్దర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారంలో ముందుకు దూసుకొని వెళ్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా అర్హత కల ప్రతి ఒక్కరికి అందించారని మరల సంక్షేమ పథకాలు అందాలన్న ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని కాబట్టి ప్రతి



ఒక్కరు ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓటు వేసి అఖండ మెజారితో గెలిపించి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్ కావేటి ఈశ్వర్ నాయుడు, వైయస్సార్సీపీ నాయకులు పోలపల్లె శివ, స్వామి, అద్దంకి జనార్ధన్, శివ, పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు నాయబ్ రసూల్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో వైసీపీ కౌన్సిలర్, నాయకులు ఇంటింటి ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఈనెల13లో జరుగు సార్వత్రిక ఎన్ని



కలలో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై ఏసీ వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిప్రచారంలో కోరినారు. వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా 14వ వార్డు ముఖ్య నాయకులు కౌన్సిలర్ నాసరి శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి అరటి పండ్ల పూజ

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవ స్థానంలో బుధవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి అరటి పండ్లతో పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ జరిగాయి. అనంతరం వేద పండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ





ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామివారికి జీవద్వజ ఉష్ట్ర వాహనానికి నారీకేళఫల సమర్పణ చేశారు. తదుపరి గణపతి పూజ, రిత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థాన వేద పండితులు, అర్చకులు పదివేల అరటి పండ్లతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన, పంచహారతులు కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ పొనకాల శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు, అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మరింత అభివృద్ధికి మళ్ళీ గెలిపించండి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రజలు మళ్ళీ కరణం వెంకటేష్‌బాబును గెలిపించాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి కోరారు. స్థానిక ఎన్‌ఆర్ అండ్ పిఎం హైస్కూల్ క్రీడా ప్రాంగణం లో బుధవారం కరణం బలరాం వాకర్స్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి



వైయస్ జగన్మోహనరెడ్డి సహకారంతో అత్యధిక నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. మహిళలకు ప్రత్యేక వ్యాయామశాల, చిల్డ్రన్స్ పార్కుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని గుర్తు చేశారు. ఈ నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌బాబును, బాపట్ల పార్లమెంట్ అభ్యర్ధిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డిని మరో సారి గెలిపించాలని మరీ మరీ కోరారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీని వాసరావు, బొనిగల జైసన్‌బాబు, కోంద్రు బాబ్జి, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు మాధవరావు, కాసాని రాము, కోడూరి ప్రసాద్‌రెడ్డి, గోలి గిరిధర్, గోలి గంగాధర్, వల్లెపు శ్రీనివాసరావు తదితరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసీపీ సంక్షేమ ప్రభుత్వం గెలుపు ఖాయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయత్వంలో వైసీపీ సంక్షేమ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మరలా అధికారం చేపట్టడం ఖాయమని జాతీయ బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వైసిపి ఎన్నికల ప్రచారకర్త (స్టార్ క్యాంపెయినర్) లాకా వెంగళరావు యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారం పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక మండల వైకాపా కార్యాలయంలో కదిరిపార్ధసారధితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఇప్పుడు చంద్రబాబును ప్రజలు నమ్మడంలేదని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతిహామీని అయిదు సంవత్సరాల సంక్షేమపాలనలో నెరవేర్చి మాటతప్పని మడమతిప్పని జనరంజక పాలన అందించారని వైసీపీకి అన్నివర్గాల ప్రజలు అండగా ఉన్నారని అదేవిధంగా రాష్ట్రంలో పారదర్శక పాలన అందించి ఎవరూ చేయని విధంగా పురాతన చరిత్రలో శ్రీకృష్ణదేవరాయల పరిపాలనకాలంలో నవరత్నాలను రాశులుగా పోసి ప్రజలకు ఇచ్చేవారని ఇప్పుడు ముఖ్యమంత్రి జగనన్న నవరత్నపథకాలతో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషిచేశారని అందులో భాగంగాఅమ్మఒడి, విద్యాదీవెన,విద్యాకనుక,విదేశీ విద్యావిధానం, నాడునెడు పథకాలతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ



పథకాలు ఇంటింటికి అందిస్తున్నారని మహిళా సంక్షేమానికి ఆసరా, చేయూత, చేదోడు, కాపు నేస్తం ఇబిసినేస్తం వంటి పథకాలు అందించారని ముఖ్యంగా పేదల ఆరోగ్యరక్షణకు ఆరోగ్యశ్రీ పథకం కింద వివిధరకాల వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్న వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారని ప్రజలు కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆశీర్వదించి ఫ్యానుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జగనన్న సంక్షేమపాలనకు మరొకసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో లాకా వెంగళరావు యాదవ్, కదిరి పార్ధసారధి, జిల్లా వైయస్సార్ టియుసి అధ్యక్షుడు మేకల బాలు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు పులిమి ఆదినారాయణ, ఇండ్ల బాలయ్య, తోట అశోక్, మునగల నారాయణరెడ్డి, సంగిశెట్టి వాసు,షేక్ రఫీ, కె.తిరుమలయ్య, పలువురు పాల్గొన్నారు.

## అకాల వర్షం... దెబ్బతిన్న బొప్పాయి పంట

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గానుగపెంట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బొప్పాయి పంట పూర్తిగా దెబ్బ తిన్నది. గ్రామానికి చెందిన జెట్టిబోయిన చిన్న లక్ష్మయ్య మూడు ఎకరాల విస్తీర్ణంలో బొప్పాయి పంట వేసి సాగు చేస్తున్నాడు. మూడు నెలల నుంచి చాలీ చాలని నీటితో సాగు చేసుకుంటూ బొప్పాయి పంటను పండించుకున్న రాత్రి కురిసిన అకాల వర్షానికి చేతికందాల్సిన పంట మొత్తం దెబ్బతిని పూర్తిగా నష్టం వాటిల్లింది. మండుటెండలకు సైతం లెక్క చేయకుండా కష్టపడి పెంచి పోషించిన బొప్పాయి మొక్కలన్ని కూడా భారీ ఈదురు గాలులకు నేలకొరిగాయి. వడ్డీలకు తెచ్చి మరి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి బొప్పాయి పంట సాగు చేసుకుని చేతికందుతున్నదన్న సమయంలో అకాల వర్షానికి పంట నష్టం జరగడాన్ని జీర్ణించుకోలేక రైతు బోరున విలపించాడు. ఈ సందర్భంగా బొప్పాయి సాగుదారుడు జెట్టిబోయిన చిన్న లక్ష్మయ్య మాట్లాడుతూ రాత్రి కురిసిన అకాల వర్షానికి చేతికందుతుందన్న బొప్పాయి పంట అందుకున్న పోయిందని అన్నారు. ఒక్కసారిగా భారీ ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులుతో కురిసిన అకాల వర్షానికి పంట మొత్తం నష్టపోయిందని, ఈ బొప్పాయి పంట సాగుకు సుమారు రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు బొప్పాయి పంట పొలాన్ని పరిశీలించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా తగు చర్యలు తీసుకొని మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





## టిడిపిలోకి చేరికలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని అంబేద్కర్ నగర్‌కు చెందిన దార్ల హరిబాబు, రమాదేవి, దాసరి వేణు, తిరుమల, ఉపేంద్ర, పద్మ, అల్లరి రవి, జ్యోతి, 9వ వార్డుకు చెందిన బైనబోయిన మాల్యాద్రి, ఆదిలక్ష్మి, మహేష్, పిల్లి వెంకటరావు, బైన మాలతి, దామా కృష్ణవేణి, వినోద్ కుమార్, వంశీ వెంకటనారాయణ, రాచగల్లు వెంకట స్వామి, శ్రీలక్ష్మి, రాంబాబు, గండు మస్తానయ్య, రాధ, పల్లవి, చెక్కా సుబ్బమ్మ, వంశీ, సాయి, మూలం రాజు, హేమంత్, సంధ్యారాణి, పద్మ, శ్రీరామ్, కిరణ్మయి, కిరణ్ కుమార్, అక్కల వెంకటరామిరెడ్డి, శివకుమారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బాలయ్య తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య, దగ్గుబాటి రజనీ కుమార్, దాసరి వెంకటేశ్వర్లు, కందుకూరు ఏఎంసీ మాజీ చైర్మన్ తలపనేని వెంకటేశ్వర్లు, దివి శ్రీధర్, శ్రీను, బత్తిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుకు వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లకు ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరుడు కదిరిపార్ధసారధి, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు.మంగళవారం రాత్రి మండలంలోని వెంగనగుంట గ్రామఎన్నికల ప్రచారంలో కదిరి పార్ధసారధి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమపాలనలో వైసిపి ప్రభుత్వం అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరుచేసి అవినీతి రహిత సంక్షేమపాలన అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేసి ఇచ్చిన ప్రతిహామీని అమలుచేసి పారదర్శక పాలన అందించినట్లు రానున్న ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా సహృదయుడు అయిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల వైసిపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో సంక్షేమపాలన కొనసాగింపుకు వైసిపిని గెలిపించాలని ప్రజలనుకోరారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి, మండల వైసిపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, మిరియం వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి జయరెడ్డి, మునగల నారాయణరెడ్డి, చోడా సుధాకరరెడ్డి, పి.వెంగళరావు, రమణారెడ్డి, కె.నారాయణ, యం.రవి,ఖాదర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీ కోసం పని చేద్దాం... పార్టీని గెలిపించుకుందాం

### - మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పార్టీకోసం పని చేద్దాం పార్టీని గెలిపించుకుందాం. ఇది మన బాధ్యత అంటూ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండెపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో ప్రచార



కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో ఆ గ్రామ యువ నాయకులు సిహెచ్ సురేష్, సిహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు. తొలుత వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మంత్రి ఆదిములపు సురేష్ బాబుకు గజమాలతో సత్కరించారు తొలిసారిగా జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామంకు రాకతో అక్కడున్న మహిళలు అధిక సంఖ్యలో చేరుకొని హారతులు ఇచ్చి బొట్లు పెట్టి కాబోయే కొండేపి శాసనసభ్యులు ఆదిమూలపు సురేష్ బాబు అంటూ మహిళలు ఆహ్వానించారు. జై జగన్ జై సురేష్ అన్న అంటూ నినాదాలు చేశారు ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కొండేపి శాసనసభ్యులుగా ఆదిమూలపు సురేష్ బాబుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మహిళలు మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుకు ఆహ్వానానికి సహకరించిన ఆ గ్రామ యువనేతలు సురేష్‌కు, శీనుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ప్రతి గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు కలిసి మెలిసి పనిచేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేడం ఖాయం అన్నారు. ఈనెల 13 జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చంద్రబాబు నాయుడు మాయమాటలు ప్రజలు నమ్మవద్దంటూ మరోసారి గుర్తు చేశారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చిరస్థాయిగా నిలవాలంటే 2024లో జరిగే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కంకణం కట్టేందుకు ప్రజల ఓట్ల ద్వారా మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ రావి శేషయ్య, గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## ప్రచారంలో గాయపడ్డ కార్యకర్తకి ఎమ్మెల్యే అన్నా ఆర్థిక చేయూత

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రచారంలో గాయపడ్డ కార్యకర్తకి అండగా అన్నా రాంబాబు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని నాగేండ్ల ముడుపు గ్రామంలో వైకాపా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపును ఆకాంక్షిస్తూ గ్రామ వైసిపి నాయకులు మంగళవారం రాత్రి పంచాయతీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాగెండ్ల ముడుపు పంచాయతీలోని బీసీ కాలనీకి చెందిన గోసుల చిన్న యోగయ్యకు ప్రమాదవశాత్తు జనరేటర్ తగిలి గాయాలయ్యాయి. ఈ సంఘటన తెలిసిన మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గాయపడిన కార్యకర్తకు వైద్యం నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించి అండగా నిలవడమే కాక, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ పది వేల ఆర్థిక సహాయాన్ని మండల సీనియర్ నాయకులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, మండల జగనన్న సచివాలయ కన్వీనర్ కలువా రామాంజనేయరెడ్డి, గ్రామ నాయకులు కందుల ఎలీషా, తిరుమల అంజయ్య, వైస్ సర్పంచ్ చీదర్ల వెంకటేశ్వర్లు, మేకల వెంకట్ రెడ్డి, ఉతురు కోటయ్య, రామకోటి, శేషు, బ్రహ్మయ్య, గణేష్, బాలు,నరసింహులు, నరసయ్య,వల్లాల శ్రీను, పెద్ద పిచ్చయ్య, చిన్న పిచ్చయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కలిసి బాధితుడు ఇంటికి వెళ్లి అందజేశారు. బాధితుడి కుటుంబ సభ్యులు అన్నా రాంబాబుకు, వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కరణం వెంకటేష్‌బాబును గెలిపిద్దాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: గత ఐదేళ్ళుగా వ్యాపారస్థులను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా పరిపాలన సాగించిన కరణం వెంకటేష్‌బాబును మళ్ళీ గెలిపిస్తామని నెహ్రూ కూరగాయాల మార్కెట్ వ్యాపారస్థులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శాసన సభ్యుడు కరణం బలరాం స్థానిక నెహ్రూ కూరగాయల మార్కెట్ లోని అందరి వ్యాపారస్థులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారస్థులు కరణం బలరాంతో మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై మా పవిత్రమైన ఓటును వేసి, కరణం వెంకటేష్‌బాబును ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా, వైయస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపిస్తాం అని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు కోంద్రు బాబ్జి, దాసరి స్వాములు, దండమూరి సంజీవరావు, చేపల కొట్టు సింగయ్య, బుచ్చియ్య నాయుడు, బొనిగల దానియేలు, గుంటూరు మాధవరావు, గోలి గంగాధర్ వాసిమల్ల బ్రదర్సు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన పాలూరు వాసులు

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు మండలం పాలూరు దొండపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరే వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు..

**నాగేశ్వర రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..**

ఈ కార్యక్రమంలో బుస్సా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆళ్ల హరికృష్ణ రెడ్డి, వల్లంరెడ్డి చంద్రారెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, పూనూరు శివరామరెడ్డి, వల్లంరెడ్డి రమణారెడ్డి, పూసపాటి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## పేదలు బాగుంటే చంద్రబాబు ఓర్వలేడు

**- అందుకే పేదలకు వచ్చే పథకాలు అడ్డుకున్నారు**

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండేపి వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్**

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేదలు సంతోషంగా ఉండటం చంద్రబాబు నాయుడుకు ఇష్టం ఉండదని, పేదల సంక్షేమం అంటే చంద్రబాబుకు కడుపు మంట అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పేదలకు అందే ఫలాలను టిడిపి నాయకులు అడ్డుకున్న తీరుపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో వాలంటీర్లను అవహేళన చేసి మాట్లాడటం, ఆ తర్వాత అదే వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందాల్సిన పింఛన్లను



అందకుండా చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారని అన్నారు. గతంలో మాదిరి ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందుకోవాల్సిన వాళ్ళు చంద్రబాబు అండ్ కో చేసిన నిర్వాకంతో రెండు నెలలు పడిన ఇబ్బంది ప్రజలంతా గమనించారని అన్నారు. మళ్లీ ఇప్పుడు సంక్షేమ పథకాలు అమలై నేరుగా వారి ఖాతాల్లో నగదు చేరకూడదని పేదలపై కక్ష కట్టిన చంద్రబాబు నేరుగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి పథకాల డబ్బులు లబ్ధిదారులకు అందకుండా నిలిపివేసిన సంగతి ప్రజలు గమనించాలన్నారు. పేదల ఉసురు తప్పకుండా టిడిపికి తగులుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందకూడదని, సరైన ఇల్లు ఉండకూడదని, ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని అన్ని రకాలుగా టిడిపి ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కూడా ఇవ్వకుండా అడ్డుకున్న సంగతి గుర్తు చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీకి పేదలు బుద్ధి చెబుతారని వైసీపీని అధికారంలోకి తీసుకురావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## దళిత వాడలో ఆకుపాటి ఎన్నికల ప్రచారం

పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కోరారు.



కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని గణేష్ నగర్, ఎస్టీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ దళితవాడలు అభివృద్ధిలో పరుగు పెట్టాలంటే 13న జరుగు ఎన్నికలలో కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల నాగేశ్వరావు, ఇండ్ల నరసింహ, మినీగా శ్రీను, షేక్ అఫ్రిద్, బ్రహ్మనాయుడు, మురళి, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యం

చీరాల, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యంగా మందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. మండలం లోని ఈపూరుపాలెంలో బుధవారం ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి హైస్కూల్ వరకు ఎంఎం కొండయ్య నాయకులతో కలిసి రోడ్ షోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## వైసీపీకి గుడ్ బై

**- కూటమికి పెరుగుతున్న మద్దతు**

**- నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా టిడిపిలోకి చేరికలు**





కందుకూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ప్రధానంగా అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీలోకి వలసలు ఊపందుకుంటున్నాయి. కందుకూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన వైసిపి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరి ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపారు.

నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పులి మల్లికార్జున్ ఆధ్వర్యంలో చదలవాడ నరేష్, శీలం విశ్వేశ్వరరావు, వెంకట్రావు, దండే కోటేశ్వరరావు, కూనపురెడ్డి హనుమంతరావు, శివయ్య, అనంత రాగయ్య, సిహెచ్.రాజబాబు, జింకా శ్రీకాంత్, శేషయ్య, యనకాల సుబ్రహ్మణ్యం, కోటయ్య, పాటి నర్సింగరావు, దండే యలమంద, మంచాల రాగయ్య, సుంకర చినకొండయ్య, సుంకరరెడ్డి, జింకా శేషు, దండే శ్రీధర్, ఆంజనేయులు, ఆళ్ళ నరసయ్య, సుబ్బయ్య, కోటయ్య, తెల్లపల్లి శ్రీకాంత్ ఇంకా పలు కుటుంబాల వారు జనసేనలో చేరారు.

గ్రామ టిడిపి అధ్యక్షుడు సాదినేని మాల్యాద్రి, నాయకులు రావూరి మహేంద్ర, యడ్ల బ్రహ్మారెడ్డి, సూరం చిరంజీవిరెడ్డి, కాకుటూరి శ్రీను, గంధం రాము, బొబ్బవరపు రామారావు, జయచంద్రారెడ్డి, సూరం శివ కోటారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరికలు...

గుడ్లూరు మండలం చినలాటరిపి పంచాయతీలోని ఆర్ సి అగ్రహారంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ గూటికి చేరాయి.

గుండ్లపల్లి ప్రసాద్, కొమరగిరి పెదఅంకయ్య, నాగార్జున, నరసింహం, చినఅంకయ్య, సిసింద్రీ, కొండయ్య, ఇండ్ల మాల్యాద్రి, పోట్లూరి శ్రీను తదితరులు పార్టీలో చేరారు.గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొన్నగంటి మాల్యాద్రి, శ్రీను, మాధవరావు, ముువ్వా శోభన్, మేకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పాలూరులో....

కందుకూరు మండలం పాలూరు దొండపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరే వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో బుస్సారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆళ్ల హరికృష్ణ రెడ్డి, వల్లంరెడ్డి చంద్రారెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, పూనూరు శివరామరెడ్డి, వల్లంరెడ్డి రమణారెడ్డి, పూసపాటి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు పట్టణంలో.,.

కందుకూరు పట్టణం 25 వార్డుకు చెందిన మాదాల మాల్యాద్రి (ఈనాడు), పత్తిపాటి మాల్యాద్రి కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ నాయకులు కొమ్మి కోటయ్య, గొంది మాధవరావు, మాదాల మల్లికార్జున, మాదాల మాలకొండయ్య పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో.....

వలేటివారిపాలెం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ గురజాల కృష్ణయ్య, గుత్తా రాంబాబు, బీరకాయల అనిల్, సత్తెనపల్లి నరేంద్ర, కోలా మాధవ, మురళి, దాసరి అజిత్, నూకతోటి షారోన్ మద్దులూరి మాధవ, మెడబలిమి మధు, దత్తు, వేణు, బందెల్ల మధు యేడశాల శశి, లింగపాలెం గ్రామానికి చెందిన వడ్లమూడి శ్రీను, వడ్లమూడి తిరుపతయ్య కుటుంబాల వారు వైసిపి పార్టీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు.. మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవ, గొర్రెపాటి శీను, మాధవ, లింగపాలెం ఉప సర్పంచ్ పిల్లి రామచంద్రయ్య పాల్గొన్నారు.

## తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం

**- సందీప్ ప్రచారానికి విశేష స్పందన**





కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయం కోసం ఆయన తనయుడు సందీప్ ఎన్నికల ప్రచారంలో దిగారు. బుధవారం ఉదయాన్నే కందు కూరు పట్టణంలోని కోటేశ్వర థియేటర్, మార్కెట్ సెంటర్లలో చిరువ్యాపారస్తులు, రోజువారి కూలీలు, కొనుగోలుదారులను పలకరిస్తూ... పార్టీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

చిన్న వయసు అయినప్పటికీ ప్రతి ఒక్కరితో కలివిడిగా మాట్లాడుతున్న తీరుకు, అక్కడివారు ఫిదా అయ్యారు. మీ నాన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు తమకు తెలుసని, ఈసారి తప్పకుండా సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని అనేకమంది చెప్పడం కనిపించింది. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపు పాలెం పంచాయతీ నాయకులు ఆవల జయరామ్,పుల్లా హరి బాబు,ఆవల సోమయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో



భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమం,అభివృద్ధి చేకూరాలంటే కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్ల మెంట్ అభ్యర్థి వి.విజయ సాయి రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి : సిఐ ప్రసాద్



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈనెల మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ అన్ని రకాల చర్యలు తీసుకుందని అందులో భాగంగానే మండల కేంద్రమైన కొమరోలులో రిజర్వ్ పోలీస్ బలగాలతో బుధవారం నాడు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని స్థానిక గిద్దలూరు సీఐ దాసరి ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బంది, రిజర్వు బలగాలతో కొమరోలు లోని ప్రధాన రహదారి పురవీధుల గుండా పోలీసు కవాతు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే దానికి పోలీసు బలగాల నుండి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ఓటర్లు నడుచుకోవాలని అటువంటి అవకాశం ఉన్నట్లయితే వెంటనే తమకు సమాచారం అందించినట్లయితే అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతూ, సంఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే గతంలో ఎన్నికల్లో ఏ ఇతర తగాదాల్లో ఉండి ఓటింగ్ రోజున ఇబ్బందులకు గురి చేస్తారన్న అనుమానం ఉన్న అటువంటి వ్యక్తులను కూడా బైండ్ ఓవర్ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, రిజర్వు పోలీసు బలగాలు పాల్గొన్నారు.

# ఓటుఅడిగే హక్కు వైకాపాకు లేదు: ఎమ్మెల్యేస్వామి



కొండపి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు వైసిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి లేదని ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాటాకుల పాలెం, చిన్న కలగుంట్ల, పెదకలగుంట్ల, జాల్లపాలెం, కొయ్యవారి పాలెం, పెట్లూరు, చవటపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి రెండవ రోజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేయడానికి అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యారని స్వామి ఆరోపించారు. సంపూర్ణ మద్యపానం నిషేధం చేశాకే ప్రజలను ఓట్లు అడుగుతామని చెప్పిన వైసీపీ పార్టీ నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల మధ్యకు వస్తున్నారని స్వామి నిలదీశారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం, రైల్వే జోన్, వెనకబడిన జిల్లాల నిధులు రాబట్టడంలో జగన్మోహన్‌రెడ్డి వైఫల్యం చెందారని స్వామి అరోపించారు. చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని తెలిపారు. కొండపి నియోజకవర్గానికి వైసిపి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదిమూలపు సురేష్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఏ గ్రామంలో తిరుగుతున్న ఎమ్మెల్యే స్వామి చేసిన అభివృద్ధి కళ్ళముందు కదలాడుతున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు కొంతమంది సురేష్ ప్రసంగాలపై పెదవి విరుస్తున్నారని గుర్తు చేశారు. కొండపి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ దేనని, ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని స్వామి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మాగుంట, దామచర్ల కుటుంబాలు ఎప్పుడు ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం కష్టపడ్డ విషయాన్ని స్వామి గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేస్తూ, రెండవ సంతకం జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తున్న భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేస్తాన్న చంద్రబాబు నాయుడుకి ప్రజలందరూ అండగా ఉండాలని స్వామి పిలుపునిచ్చారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్వామి సూచించారు. ప్రకాశం జిల్లాలో పెద్ద ఎత్తున ఫార్మా కంపెనీలను ఆహ్వానించి యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా యువనేత నారా లోకేష్ చర్యలు తీసుకుంటారని స్వామి అన్నారు. సంక్షేమ ముసుగులో దోపిడీకి పాల్పడ్డ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కావాలో, లేక భావి తరాల భవిష్యత్ అందంగా తీర్చిదిద్దే నారా చంద్రబాబు నాయుడు పరిపాలన కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని స్వామి పిలుపునిచ్చారు. నాడు విజన్ 20 20 తో సాఫ్ట్వేర్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి గ్రామీణ యువత సైతం నేడు అగ్ర దేశాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు చూపించి చొరవని స్వామి తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాలు ప్రథమ స్థానంలో ఉంటే



- జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాలను సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని దివాలా తీసే దిశగా పరిపాలన సాగించాలని స్వామి ఆరోపించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్మోహన్ రెడ్డి యువతను మోసం చేయడంతో పాటు వారికి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు అలవాటు చేసి యువత భవితను నాశనం చేశారని స్వామి విమర్శించారు. మే 13న జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వామి కోరారు. కార్యక్రమం లో మాజీ పలువురు నాయకులు, కార్యకర్తలు, తెదేపా అభిమానులు పాల్గొన్నారు.

## నేడు కూడా పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

- ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోండి
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవటానికి గురువారం కూడా అవకాశం కల్పిస్తు న్నట్లు కలెక్టర్. జిల్లా ఎన్ని కల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ప్రకాశం జిల్లాలో ఓటు కలిగి ప్రకాశం జిల్లాలోనే పనిచేస్తున్న ఉద్యోగులకు ఈనెల నాలుగో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించినట్లు బుధవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ గడువును మరో రోజు పొడిగించి గురువారం కూడా ఓటు వేసేలా అవ కాశం కల్పిస్తున్నామన్నారు. అర్హులైనప్పటికీ ఏవైనా కారణాల వలన ఓటు వేయలేకపోయిన వారు ఈ అవ కాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 10న ముండ్లమూరులో గొట్టిపాటి లక్ష్మి ప్రచారం

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు పంచాయతీలో ఈనెల 10వ తేదీన దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రచారం నిర్వహిస్తున్నట్లు గ్రామ టిడిపి నాయకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండలంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నామని టిడిపి నాయకులు తెలిపారు.

## తనయురాలు కోసం తల్లి ప్రచారం

గొట్టిపాటి కుటుంబం ప్రజాసేవకే అంకితం

దర్శి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

గొట్టిపాటి పద్మ





దర్శి మేజర్ న్యూస్. దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు క్కే ఆమె తల్లి మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య సతీమణి గొట్టిపాటి పద్మ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మా మామయ్య మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు, గొట్టిపాటి నరసయ్య, రవి గత నలభై సంవత్సరాలు నుండి ప్రజా సేవలో ఉన్నారని, తమ కుటుంబం ఇచ్చిన మాటకు నిల బడి ప్రజా సేవ చేస్తున్నామని అన్నారు. దర్శి మండలం - రాజంపల్లి గ్రామంలో గొట్టిపాటి పద్మావతి ప్రచారం బుధవారం నిర్వహించారు. దర్శి అభివృద్ధి కి లక్ష్మి కృషి చేస్తారని అన్నారు. దర్శి నియోజకవర్గంలో తన కూతురు టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్దిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మివిజయానికై దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటిఇంటికి తిరిగి ప్రచారం గొట్టిపాటి పద్మావతి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు గురుంచి ప్రజలుకు వివరించారు. రాజంపల్లి గ్రామస్థులు చూపిన అభిమానం మరువ లేనిదని వారి ఋణం అభివృద్ధి రూపంలో తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన, బి.జె.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

ఇన్టిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం సందర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారులు బుధవారం కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణలను ప్రకాశం భవనంలో కలిశారు. ఎన్నికల సమయంలో విధుల నిర్వహణపై ఈ సందర్భంగా ట్రైనీ ఐ.పి.ఎస్‌ల కు వారు పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర విషయాలపై కలెక్టరేట్ నుంచి పర్యవేక్షించేలా ఏర్పాటు చేసిన ఇన్టిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ట్రైనీ ఐపిఎస్‌లు సందర్శించారు. ఈ కేంద్రం పనిచేస్తున్న విధానాన్ని పలు విభాగాల నోడల్ ఆఫీసర్లు ఈ సందర్భంగా వారికి వివరించారు.

## అన్నదాత పథకం ద్వారా రైతులకు యేటా రూ.20 వేలు

### కొత్తపల్లె గ్రామ ఇంటింటి ప్రచారంలో ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు యేటా రూ. 20వేలు అందచేయటం జరుగుతుందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలని పంపిణీ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని అందుకు ప్రతీ ఒక్కరూ మద్దతుగా నిలిచి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# ఎన్నికలలో వైకాపా గెలుపు తథ్యం

## - మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా గెలుపు తథ్యమని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్న ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలోని బడుగు బలహీన దళిత పేద వర్గ వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ పథకాల లబ్ది నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, సున్నా వడ్డీ రుణాలు, చేయూత, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ వార్డు



విలేజ్ క్లినిక్, నాడు నేడు, పించన్లు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీ రహితంగా, అవినీతికి దూరంగా ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందజేశారని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా 50 కుటుంబాల ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులుకు ప్రభుత్వ పథకాలు అందించారని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి జగనన్న కాలనీలో వారికి ఇల్లు కట్టించారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. అందువలన ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఒంగోలు పార్లమెంటు వైకాపా ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కారుమంచి గ్రామస్తులకు మంత్రి సురేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, సింగయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమంచి రావాల్సిందే

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ మరోసారి అధికారంలోకి రావాల్సిందేనని గార్లపాటి లక్ష్మణరావు మరియు గుర్రం భరత్‌కుమార్‌తో పాటు అవ్వారు శ్రీనివాసరావులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమంచి కృష్ణమోహన్ బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు గ్లాసు అధినేత గార్లపాటి లక్ష్మణ రావు, సీయట్ టైర్స్ డీలర్ గుర్రం భరత్‌కుమార్, వస్త్ర



వ్యాపారి అవ్వారు శ్రీనివాసరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన ఆమంచి కృష్ణ మోహన్‌ను ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. ముందుగా శ్రీసంతాన సీతారామ మందిరంలో ఆమంచి కృష్ణమోహన్ ప్రత్యేక పూజలు చేయించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి, సీతారామ మందిరం వీధి, పుత్తూరు రాజుల వీధి, ఎఆర్ మెయిన్ రోడ్డు, ఆకృతి మెయిన్ రోడ్డులలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ డిజిటల్ చిన్న, సునీల్, బబ్లు, కర్పూరపు నాగరాజు తదితరలున్నారు.

# నిరంతర శ్రమ విజయానికి చేరువ చేస్తుంది

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శిక్షణార్థులకు నిరంతర శ్రమతో కూడిన పట్టుదల ఉంటే విజయం చేకూరుతుందని ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజ్ మరియు విశ్రాంత గ్రంథపాలకుడు పుల్లగూర జయశీలరావులు అన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న



గ్రూప్-2 ప్రిలిమ్స్ శిక్షణార్థులకు బుధవారం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పంపిన ఆంధ్రప్రదేశ్ సామాజిక సాంస్కృతిక చరిత్ర(విజ్ఞాన సరస్వం) పోటీ పరిక్షలకు ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని శిక్షణార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా జయశీలరావు, పుష్పరాజ్‌లు మాట్లాడుతూ శిక్షణ పొందిన వారిలో ఎక్కువ శాతం మంది ఉద్యోగాలలో స్థిర పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శీలం విద్యాసాగర్‌రావు, రమేష్‌బాబు, జి మంజుల, పార్వతి, సుమ, ఎన్ బాబురావు, చిన్న పాప తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటేసి గొట్టిపాటి లక్ష్మిని గెలిపించండి

## - ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి పద్మావతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని ఆకాంక్షిస్తూ విజయాన్ని చేకూరే విధంగా ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గొట్టిపాటి లక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని గొట్టిపాటి లక్ష్మి తల్లి గొట్టిపాటి పద్మావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి గొట్టిపాటి లక్ష్మి మీ ఇంటి ఆడబిడ్డ లాగా ఆదరించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి లక్ష్మి కాబట్టి ప్రతి ఒక్కరు లక్ష్మికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి లక్ష్మిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల సమన్వయకర్త ఎర్రంశెట్టి చిరంజీవి జనసేన వీర మహిళ సుజాత ఒంగోలు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు సుబ్బయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మయ్య జనసేన నాయకులు తూము రవి కుమార్,



తోట కృష్ణ, టిడిపి నాయకులు గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, (చందన) సానే ఆంజనేయులు, బద్దుల శీను, గూడ పుల్లారెడ్డి, గిరిబాబు, వై.కాశి రెడ్డి, బి.కార్తిక్, షేక్ మీరా మొహిద్దిన్, డానీ, వై.సురేష్, సానే సురేష్, నేరెళ్ల కిశోర్, రాయుడు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కందుల రోహిత్ రెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో మైయిన్ బజార్‌లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కందుల రోహిత్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశం ఇవ్వండి రెండు పర్యాయాలు ఓడిపోయాడని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించమని, ఒక్క అవకాశం ఇస్తే మార్కాపురం



ప్రజలు ఋణం తీర్చుకుంటానని అభివృద్ధి, మార్కాపురం ప్రజలకు అన్ని విషయాలలో అండగా నిలబడతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య యాదవ్, కాళంగి శ్రీనివాసులు యాదవ్, మేకల వెంకట్ యాదవ్, కొలగట్ల కాశీశ్వర రెడ్డి, ఈర్ల కాశయ్య, ఈర్ల శ్రీను, షేక్ ఖాసీంవలి, వనపర్తి నాగేంద్ర, గోసు వెంకటేశ్వర్లు, గోసు నరసింహ, జనసేన నాయకులు వెలుగు కాశీరావు, సునీల్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయి

## - మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2019న ప్రజలు తెలిసి తెలియక మాయమాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే వారి నమ్మకాన్ని ఒమ్ము చేసి సైకో ప్రభుత్వం రావడంతో ప్రజలు విసిగించింది ఈ పరిపాల మాకొద్దు అంటూ ఈ పరిపాలన ఇంకా మనకి తరిమేద్దాం ఈ పరిపాలన ఇంకా అయిపోయినది సైకో ప్రభుత్వాన్ని తమ్మి కొట్టేద్దాం అని రీతిలో ప్రజలు ఉన్నారని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు బుధవారం తెలిపారు. అయితే ఐదేళ్ల నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక విడతల వారీగా ముఖ్యమంత్రి ఇంకా మాకొద్దు అంటూ ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్నారు. ఈ సైకో ప్రభుత్వానికి ప్రజలు ఓట్ల ద్వారా ఈనెల 13 జరిగే



ఎన్నికల్లో ఓట్లతో సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే విసిగి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య ఒంగోలు పార్లమెంటు సభ్యుడు ప్రస్తుతం ఒంగోలు టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి సైక ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఈసారి కొండేపి నియోజకవర్గం భారీ మెజార్టీతో స్వామి గెలవడం ఖాయం అంటూ ఆయన సందర్భంగా తెలిపారు. ఇప్పటికే భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీలో చేరుతున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిపాలన చాలు ప్రజలకు చంద్రన్న పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# శ్రావణి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

పొదిలి రూరల్ ,మేజర్ న్యూస్ : జనసేన పార్టీల నుండి 15 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకొని పార్టీలో వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన వైకాపా నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు అయిన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డి ఎమ్మెల్యే



అభ్యర్థిగా అన్నా రాబాంబులను ఆధ్యాధిక మెజారిటీతో గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సాయిరాజేశ్వర రావు మాజీ టౌన్ కన్వీనర్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు

# బ్యాలెట్ నమూనపై తెదేపా నేతలు విస్తృత ప్రచారం

అద్దంకి, మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో తెదేపా నేతలు బ్యాలెట్ నమూనా పై విస్తృత ప్రచారాన్ని బుధవారం సాయంత్రం చేపట్టారు. పట్టణ పరిధిలోని 20 వార్డులలోని తెదేపా నేతలు కార్యకర్తలు ఇంటింటికి పర్యటిస్తూ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా బ్యాలెట్ నమూన ను ఓటర్లకు చూపిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొట్టిపాటి రవికుమార్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలి

పొదిలి,మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్రం అన్ని విదాలుగా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఈదా సుధాకర్కరెడ్డి, సయ్యద్ జావెద్ అన్వర్లు అన్నారు.బుధవారం స్థానిక ఒంగోలు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పొదిలి,మర్రిపూడి, తరుపాడు, మార్కాపురం మండల కన్వినర్లు షేక్ నసరుద్దీన్, ధర్నాసి సుబ్బారావు, బడేసాహెబ్, ఇస్మాయిల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నేతపాలెం బాబు, నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షులు కొత్త పులి వెంకటేశ్వరరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు పోలూరి రాధాకృష్ణ యువ నాయకులు షేక్ నాయబ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

## 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సామంతపూడి

పొదిలి, మేజర్ న్యూస్: టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కా పురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ బుధవారం స్థానిక ఏడో వార్డులోని విరాట్ నగర్ లో మాజీ



శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# వైసీపీని ప్రజలు తరిమి కొడతారు

చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్రం నుంచి వైసీపీని ప్రజలు తరిమి కొడతారని ముఖ్యమంత్రి సొంత చెల్లెలు షర్మిళ అంటున్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన టిడిపి కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్సీ అనురాధ సందర్శించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు.



అవినాష్‌రెడ్డి, జగన్, భారతీ రెడ్డి పాస్ పోర్టులను సీజ్ చేయాలని, ఓట్లు వేయకపోతే గొడ్డలితో నరకాలని భారతీరెడ్డి చెప్పిందని స్వయనా జగన్ చెల్లెలు షర్మిళ అన్నారని గుర్తు చేశారు. వైసీపీ మంత్రులను, ఎమ్మెల్యేలను వారి సొంత కుటుంబ సభ్యులే ఛీ కొడుతున్నారని, వైసీపీ ఓటు వేయవద్దని షర్మిళ రాష్ట్ర ప్రజలను కోరుతున్నారన్నారు. జగన్ తరుపునా ఎన్నికల్లో ప్రచారం చేయాల్సి వస్తుందని కన్నతల్లి విజయమ్మ సైతం అమెరికా వెళ్ళారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్థులను దోచుకోవాలనుకున్న జగన్ ఎత్తుగడ ను చిత్తు చేసేందుకు ప్రజలు తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, ఉమ్మడి కూటమిని 161 సీట్లుతో అఖండ విజయాన్ని అందించి, నారా చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# కొప్పరం లో ప్రచారం నిర్వహించిన హనీమిరెడ్డి

సంతమాగులూరు, మేయర్ న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామంలో అద్దంకి వైసిపి ఇంచార్జ్ పాణ్యం హనిమిరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు రానున్న ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అసెంబ్లీ అభ్యర్థిగా తనను బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా నందిగామ సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు,

